

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 9 అక్టోబర్ 2025 | 16 పేజీలు


# మేడారం పనులపై శ్రద్ధ పెట్టండి



2లో

**అన్నిశాఖల అధికారులు పనులు పరిశీంచాలి**

**రోడ్డువిస్తరణ, దేవాదాయ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు అప్రమత్తంగా ఉండాలి..**

**అధికారులతో కలిసి పరిశీలించిన కలెక్టర్ దివాకర్**

మేడారం ప్రభాతవార్త : మహజాతర సమీపుస్తుంది, భక్తుల రద్దీ పెరుగు తుంది. పనుల పరిశీలనకు జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ మేడారాన్ని సంద ర్శించారు. గద్దెల చుట్టు పనుల కోసం చేసిన మార్కింగును ఎరిశీలించి, ఆర్‌అండ్‌బి, దేవాదాయ, ఆర్చిటెక్ అధికారులు, ఈఎన్‌సి మొహన్ నాయక్‌తో కలసి చేపట్టె పనులను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ మేడారం పనులపై శ్రద్ధపెట్టండని సూచించారు. ఇప్పటికె గద్దెలచుట్టు చేపట్టే పనులకోసం పనికిరాని భవనాలు, చెట్లను తొలగించారు.

## మొదటి విడత ఎన్నికల నిర్వహణపై

# సమీక్ష సమావేశం..

**జిల్లాలో మొదటి విడతలో 6 జెడ్పీటిసి, 58ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త : జిల్లాలో మొదటి విడత జరుగనున్న జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్లు స్వీకరణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



2లో

## బాకీ కార్డు X దోకా కార్డు =

# స్థానిక సంస్థల ఎన్నికలు



2లో

చిట్యాల, ప్రభాతవార్త

పదేళ్ల కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ, రెండేళ్ల పదవీ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందడాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ బాకీ కార్డులతో ప్రజల్లోకి వెళుతుంది, వారి ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ పదేళ్ల కాలంలో చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి నిరూపిం చిందని కాంగ్రెస్ శ్రేణులు దోకా కార్డు లను చేబుని ప్రచార అస్త్రాలకు పదును పెడుతున్న రెండు పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన అస్త్రాలుగా విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రజల్లోకి వెళుతున్నాయి .

## రూ. 20 లక్షల గంజాయి పట్టివేత

**ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ : ఏసిపి. నరసింహారావు**



హసన్ పర్తి, ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ పోలీసు లకు అందిన పక్కా సమాచారం మేరకు హాసన్ పర్తి మండలంలోని ముచ్చర్ల క్రాస్( హైదరాబాద్ హైవే) వద్ద పశ్చిమ బెంగాల్ కు చెందిన రాను హుస్సేన్, నూర్ మహమ్మద్ మియా లను అరెస్టు.. 2లో



## సమాచార హక్కు చట్టం

# వజ్రాయుధం

**సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలి : జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్**

**సమాచార హక్కు చట్టం వారోత్సవాల నిర్వహణకు అధికారులకు ఆదేశాలు**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.సమాచార హక్కు చట్టం, 2005 (RTI చట్టం) అనేది భారత పార్లమెంట్ ద్వారా రూపొందించబడిన ఒక చట్టం. ఇది ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే పౌరుల హక్కుకు సంబంధించినది. జవాబుదారీతనాన్ని పెంచుతుంది. పాలనలో పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ చట్టం అక్టోబర్ 12, 2005న అమలులోకి వచ్చింది, ఇది ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారాన్ని పొందడానికి పౌరులకు అధికారం ఇస్తుంది.

2లో

### మొదటి విడత ఎన్నికల నిర్వహణపై
# సమీక్ష సమావేశం..

## జిల్లాలో మొదటి విడతలో 6 జెడ్పీటిసి, 58ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో మొదటి విడత జరుగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 6 జడ్పిటిసి, 58 ఎంపిటిసి స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో గన్ పూర్, చిట్యాల, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్ల పల్లి, టేకుమట్ల మండలాలకు జరుగనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి జడ్పిటిసి లకు 6, ఎంపిటిసిలకు 19 మంది రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షి కంగా నిర్వహించాలనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి విరుద్ధ చర్యలు చోటు చేసుకోకుండా కఠినంగా పర్యవేక్షి ంచాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లతో శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులు అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఏ ఎస్ పి నవీన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** సమాచార హక్కు చట్టం, 2005 (ఆర్టీఐ చట్టం) అనేది భారత పార్లమెంట్ ద్వారా రూపొందించబడిన ఒక చట్టం. ఇది ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే పౌరుల హక్కుకు సంబంధించినది.జవాబుదారీతనాన్ని పెంచుతుంది. పాలనలో పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ చట్టం అక్టోబర్ 12, 2005న అమలులోకి వచ్చింది, ఇది ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారాన్ని పొందడానికి పౌరులకు అధికారం ఇస్తుంది. ఈ సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు.సమాచార హక్కు చట్ట వారోత్స వాలలో భాగంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా,మండల అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన శిక్షణకు అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్స వాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు సమాచార హక్కు వారోత్స వాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం యొలక్ష్యాల్ను వివరించారు.

**పారదర్శకత, జవాబుదారీతనం:** ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించడం.పౌరుల భాగస్వామ్యం: ప్రభుత్వ పనులపై అవగాహన పెంచి, ప్రజాస్వామ్య ప్రక్రియలలో పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.సమాచార ప్రాప్యత: ప్రభుత్వ అధికారుల వద్ద ఉన్న సమాచారాన్ని పొందేందుకు పౌరులకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం.

**ముఖ్యమైన విషయాలు:** ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు: భారతదేశంలోని ఏ పౌరుడైనా ఈ చట్టం కింద సమాచారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఏ సమాచారం పొందవచ్చు:** ప్రభుత్వ కార్యకలాపాలు, పనులు, మరియు విధానాలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని పొందవచ్చు.

**ఆన్లైన్ దరఖాస్తు:** జాతీయ సేవల పోర్టల్ ద్వారా కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలకు ఆన్‌లైన్‌లో సమాచారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**బహిర్గతం చేయకూడని అంశాలు:**
వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన సమాచారం, దేశ భద్రతకు ముప్పు కలిగించే సమాచారం వంటి కొన్ని అంశాలను బహిర్గతం చేయకూడదని చట్టం నిర్దేశిస్తుంది.

**అప్పీల్ విధానం:**
దరఖాస్తు తిరస్కరించబడితే, మొదటి అప్పీలేట్ అథారిటీకి, ఆపై కేంద్ర సమాచార కమిషన్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. ఎలా దరఖాస్తు చేయాలి జాతీయ సేవల పోర్టల్ (National Portal of India) వెబ్‌సైట్‌కు వెళ్లండి."ఫైల్ యువర్ ఆర్టీఐ అప్లికేషన్ ఆన్‌లైన్" అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.దరఖాస్తు ఫారమ్‌ను అవసరమైన వివరాలతో (మీ పేరు, చిరునామా, విద్యా వివరాలు, ఫోన్ నంబర్ మొదలైనవి) పూరించండి.ఇతర ప్రభుత్వ పోర్టల్స్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.

## బాకీ కార్డు X దోకా కార్డు =
# స్థానిక సంస్థల ఎన్నికలు

**చిట్యాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
పదేళ్ల కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ, రెండేళ్ల పదవీకాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందడాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ బాకీ కార్డులతో ప్రజల్లోకి వెళుతుంది, వారి ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ పదేళ్ల కాలంలో చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి నిరూపించిందని కాంగ్రెస్ శ్రేణులు దో కా కార్డు లను చేబుని ప్రచార అస్త్రాలుగా పదును పెడుతున్న రెండు పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన అస్త్రాలుగా విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రజల్లోకి వెళుతున్నాయి . ప్రధానంగా జిల్లా లో బి ఆర్ఎస్ పార్టీ బాకీ కార్డులను చేబుని కాంగ్రెస్ పార్టీని, వారి వైఫల్యాలను ఎండగాడుతూ ప్రచారం చేయడం జరుగుతుండగా, ఇందుకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ పార్టీ ప్రచారం పై బాకీ కార్డు కాదు, దోకా కార్డు అని ప్రచార అస్త్రాలను తయారుచేసి ముందుకు వెళుతుంది. వివరాల్లోకి వెళితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కూలీలకు రూ 25 వందల చొప్పున చెల్లిస్తామని, రైతు భరోసా రూ 5 వేల నుండి రూ 15 వేల కు ఎకరాకు చెల్లిస్తామని హామీలు ఇచ్చి విస్మరించిందని తెలియజేస్తున్నారు. నిరుద్యోగ భృతి రూ 3 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని పేర్కొన్నారు. పెన్షన్లను రూ 2 వేల నుండి రూ 4 వేలు వికలాంగులకు రూ 6 వేలు అందిస్తామని అమలు చేయకుండా పోయిందని ఇంకా ఇతర విషయాలలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపిస్తూ బాకీ కార్డులను బి ఆర్ ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రధాన అస్త్రాలుగా మార్చుకునీ ప్రచారం చేస్తుంది. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి మాజీ సీఎం కేసీఆర్ పాలన కొనసాగించి ప్రజాధనాన్ని దో సుకున్నారని ఆరోపిస్తూ దోకా కార్డు చేబుని తమ ప్రచారహస్త్రాలకు పదును పెట్టారు . దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించారని, పార్టీ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చి అధికారం దక్కగానే హామీ ఇచ్చిన నాయకుడే సీఎం కుర్చీలో కూర్చున్నాడని మండిపడ్డారు. కేజీ టు పీజీ విద్య అడ్రస్ లేకుండా పోయిందని, డబుల్ బెడ్ రూమ్ లను కట్టించిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో బి ఆర్ఎస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అయితే నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి లు పరస్పర దూషణలు చేసుకుంటూ ప్రెస్ మీట్ లు పెట్టుకోవడం విశేషం . పార్టీల అధిష్టానం ఇచ్చిన మేరకు మండలంలో కాంగ్రెస్, టిబి ఆర్ ఎస్ శ్రేణులు వేరువేరుగా తమ ప్రచారహస్త్రాలకు పదును పెట్టి ప్రజల్లోకి వెళ్లడం వల్ల ప్రజలు, ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులను బట్టి ఓట్లు వేసే పరిస్థితి జిల్లా వ్యాప్తంగా నెలకొందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అయితే నేటి హైకోర్టు తీర్పును బట్టి ఎన్నికలు జరుగుతాయా, లేదా అనే ఓటర్ల ప్రశ్నకు సమాధానం రానుంది. అయితే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి రాకుండా తగ్గిస్తూ హైకోర్టు నుండి తీర్పురావచ్చని భావిస్తున్నారు. ఏది ఏమైనా భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు ఒకరి మీద ఒకరు చేసుకుంటున్న విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. వీరి ప్రచార అస్త్రాలు ఏ పార్టీకి లాభాసాటిగా ఉంటాయో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం తెలుస్తోంది.

## మేడారం పనులపై శ్రద్ధ పెట్టండి

**అన్నిశాఖల అధికారులు పనులు పరిశీలించాలి**
**రోడ్డువిస్తరణ, దేవాదాయ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు అప్రమత్తంగా ఉండాలి..**
**అధికారులతో కలిసి పరిశీలించిన కలెక్టర్ దివాకర్**



**మేడారం ప్రభాతవార్త :** మహాజాతర సమీపుస్తుంది, భక్తుల రద్దీ పెరుగు తుంది. పనుల పరిశీలనకు జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ మేడారాన్ని సంద ర్శించారు. గద్దెల చుట్టు పనుల కోసం చేసిన మార్కింగును పరిశీలించి, ఆర్‌అండ్‌బి, దేవాదాయ, ఆర్కిటెక్ అధికారులు, ఈఎన్‌సి మోహన్ నాయక్‌తో కలసి చేపట్టె పనులను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ మేడారం పనులపై శ్రద్ధపెట్టండని సూచించారు. ఇప్పటికె గద్దెలచుట్టు చేపట్టే పనులకోసం పనికిరాని భవనాలు, చెట్లను తొలగించారు.

**రోడ్డువిస్తరణ, తాగునీటి పనులను త్వరగా పూర్తి చేయండి..**
రోడ్డు విస్తరణ, తాగునీటి పనులను త్వరగా పనులను ప్రారంబించాలన్నారు. ఆర్టీసి జైజంక్షన్, నుంచి వాగుకువచ్చెరోడ్డు, గద్దెలవెనుక వైపున గలది, జంపన్న వాగు నుంచి గద్దెలదాక గల రోడ్డు విస్తరణ పనులు తొందరగా ప్రారంభిస్తె బాగుంటుందన్నారు. అదికారులంతా సమన్వయంతో పనిచేస్తెనె పనులు తొందరగా అవుతాయన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి వాల్లంతా సమయస్పూర్తిని చూసుకుని వారి,వారి పనులపై శ్రద్ద చూపాలన్నారు. ఆర్ డబ్యూ ఎస్ అదుకారులు మేడారం సందర్శించి ఉంటె వాళ్లకు విషయం తెలిసి ఉండేదన్నారు. భక్తులకు తాగునీరు అత్యవసరమైనది కాబట్టి అవసరమైన ప్రదేశాల్లో తాగునీటి పనులు చేపట్టాల న్నారు. పనుల కోసం ఇప్పటికె ఎండోమెంట్ మార్కింగు ఇచ్చారని ఈఎన్‌సి మోహన్ నాయక్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి, పిఆర్అధికారులు, ఈఓ మేకల వీరస్వామి తదితరులు ఉన్నారు.

## రూ. 20 లక్షల గంజాయి పట్టివేత

**ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ : ఏసిపి. నరసింహారావు**

**హసన్ పర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్సిటీ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు హసన్ పర్తి మండలంలోని ముచ్చర్ల క్రాస్( హైదరాబాద్ హైవే) వద్ద పశ్చిమ బెంగాల్ కు చెందిన రాను హుస్సేన్, నూర్ మహమ్మద్ మియా లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 41 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు , దాని విలువ 20 లక్షల 50వేల రూపాయలు ఉంటుందని బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ ఏసీపీ, పి. నరసింహారావు తెలిపాడు. ఏసిపి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న , పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన రాను హుస్సేన్, నూర్ మహమ్మద్ మియా లను విచారించగా రాను హోస్సేన్, తండ్రి . అల్తాఫ్ హోస్సేన్, 33 సంవత్సరాల వయసుగల రాను హుస్సేన్ ముస్లిం కులానికి చెందిన వాడని, ఆయన పెయింటింగ్ పనులు చేస్తూ గంజాయికి అలవాటు పడినట్టు తెలిపాడు. ఈయన నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్, తండ్రి సిరెన్ బర్మన్, సదిఅలేర్ కుతి, కోచ్ బేహార్ , వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కూలీల అడ్డ వద్ద అమ్మేసరికి తనకు అధిక లాభం రావడంతో అట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసి, సెంట్రింగ్ పనులు చేసుకుంటున్న పశ్చిమబెంగాల్ కు చెందిన తన చిన్ననాటి స్నేహితుడైన నూర్ మొహమ్మద్ మియా ను సైతం గంజాయి అమ్ముటకు ప్రేరేపించినాడు. సులభంగా, అధిక మొత్తంలో డబ్బులు సంపాదించాలని అత్యాశతో గంజాయి ట్రాన్స్ పోర్టు చేయుటకు నూర్ మొహమ్మద్ మియా సైతం ఒప్పుకున్నాడు. ఆ తరువాత ఇద్దరు నెలరోజులపాటు పని చేసి చెరో ఒక లక్ష రూపాయలను సమకూర్చుకొని గంజాయి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని సికింద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి సికింద్రాబాద్ కు చేరినారు. కానీ సికింద్రాబాద్ లో పోలీసులను చూసి భయపడిన వారు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడ నుండి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్ కు వచ్చినట్లు ఆయన తెలిపాడు. అక్కడి నుంచి హైవే లొకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్దకు చేరుకున్నారు. ఎలాగైనా వెంటనే సికింద్రాబాద్ కు వెళ్లాలని ఆత్రుతతో లారీలు ఆపే క్రమం లో కేయూ పోలీసుల కంటపడిన ఆ ఇద్దరిని పట్టుకొని అదుపులోకి తీసుకొని గంజాయి , మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి, వారిని రిమాండ్ కు తరలించి నట్లు ఏసీపీ తెలిపాడు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామని తెలిపినాడు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసిపి నరసింహారావు, కాకతీయ యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ ను, ఎస్సై .కళ్యాణ్ కుమార్ , పెట్రోలింగ్ పోలీసులను అభినందించాడు.



# వాటర్ ప్లాంట్ తో ప్రజల ఆరోగ్యం బేజారు

### గాలికి వదిలేసిన

### చెంజర్లలో వాటర్ క్యాన్ లో తోక పురుగులు..

### నిద్ర మత్తులో అధికారులు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

సురక్షితమైన త్రాగునీరును సరపర చేస్తున్నామని పైకి ప్రగల్బాలు పలుకుతూ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఆర్వో ప్లాంట్ నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూన్న, తనిఖీ చేపట్టవలసిన అధికారులు నిద్ర వస్తాలో చెప్పడానికీ నిదర్శనం చెంజర్ల గ్రామంలో కొనసాగుతున్న ఓ ఆర్వో ప్లాంట్. మానకొండూర్ మండలంలోని చెంజర్ల గ్రామంలోని ఓ వాటర్ ప్లాంట్ లో నుండి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి క్యాన్ లో నీరు తీసుకువెళ్లి చూడగా తోక పురుగులు కనిపించాయి. నీటిలో తోక పురుగులు వస్తున్నాయని ప్లాంట్ నిర్వాహకులను బాధిత వ్యక్తి ప్రశ్నించగా కస్టమర్లపై ప్లాంట్ నిర్వాహకుడు దుర్భాషలాడుతు ఎవరికైనా చెప్పుకో ఏం చేసుకుంటావో చేసుకో అంటూ దురసగ ప్రవర్తించాడు. గ్రామంలో మిషన్ భగీరథ నీరు ప్రజలకు సరిగా అందకపోవడంతో ఇదే అదునుగా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మినరల్ వాటర్ పేరిట శుద్ధి లేని జలాన్ని ప్రజలకు అంటగడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆరోపించారు. బిఐ ఎస్ భారతీయ ప్రమాణాల సంస్థ గుర్తింపు లేకుండా మండలంలో పదుల సంఖ్యలో ప్లాంట్లు నిర్వహిస్తున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన రెవిన్యూ,ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్రమత్తులో ఉన్నారు.వాస్తవంగా భారతీయ ప్రమాణాల సంస్థ 60 రకాల నాణ్యత ప్రమాణాలు పాటించాలని దిశా నిర్దేశం చేసినప్పటికీ నీటి శుద్ధి ప్లాంట్ల యజమానులు పట్టుమని రెండు మూడు బేసిక్ ప్రమాణాలు కూడా పాటించడం లేదు. బిఐఎస్ మార్గదర్శకాల ప్రకారం ప్రైవేటు మినరల్ వాటర్ ప్లాంట్లలో శుద్ధి చేసిన నీటిలో కరిగిన ఘన పదార్థాల మోతాదు 1లీటరు నీటికి 100150మి.గ్రా ఉండాలి. కానీ ఎక్కడ ఆ నిబంధన పాటించడం లేదు. 1లీటరు నీటిలో క్యాల్షియం 75 మిల్లీ గ్రాములు మెగ్నీషియం 30 మిల్లీ గ్రాములు ఫ్లోరైడ్ మోతాదు ఒక మిల్లీగ్రామ్ ఐరన్ మోతాదు 0.3 మిల్లీగ్రామ్ మించకుండా ఉండాలి. అయితే ఇక్కడి ప్రైవేట్ వాటర్ ప్లాంట్లలో ఇలాంటి ప్రమాణాలు పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తూ ప్రజలను దోపిడి గురి చేస్తున్నారు. వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్న నిర్వాహకులు యదేచ్ఛగా నీటిని వ్యాపారం చేస్తున్న అధికారులు మాత్రం తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైన అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా కానీ అటువైపు వారు కన్నెత్తి చూడడం లేదని అంటున్నారు. తాగునీటి వ్యాపారం లక్షల్లో జరుగుతుంది.మండలంలో సుమారు 70 వేల జనాభా 80!! మంది మినరల్ వాటర్ కు అలవాటు పడ్డారు. 20 లీటర్ల క్యాన్ కి పది రూపాయల నుండి 20 రూపాయల వరకు ప్రైవేటు వాటర్ ప్లాంట్ల యజమానులు విక్రయిస్తున్నారు. ఇలా రోజుకు వేలల్లో వ్యాపారం కొనసాగుతుం దిప్రమాణాలు లేని నీటిని తీసుకోవడం ద్వారా దుష్పరిణామాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిలో రుచి కోసం రసాయనాలు కలపడం ద్వారా కిడ్నీకి సంబంధించిన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అలాగే కండరాల్లు కీళ్ల నొప్పులు ఎముకల పట్టుత్వం కోల్పోయే అవకాశం ఉందని బిఐఎస్, ఐఎస్ఓ సర్టిఫైడ్ చేసిన నీటిని తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.మినరల్ వాటర్ పేరుతో ఒక్కో వాటర్ ప్లాంట్ లో ఒక క్యాన్ కి పది రూపాయలు ఆటోలో సప్లై చేస్తే 20 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆ నీరు మాత్రం ఏమి బాగుండడం లేదు. గత్యంతరం లేక మిషన్ భగీరథ నీరు రాక ఆ నీటినే తాగుతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన నీటిని సరఫరా చేసే విధంగా ప్రతి వాటర్ ప్లాంటూ ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు..



## అసమర్ధత వీడి అప్రమత్తం కావాలి

### -కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి

*సంగెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

అసమర్ధత వీడి అప్రమత్తం కావాలని సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి ఒక హెచ్చరికగా చెప్పారు. స్థానిక సంస్థల సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయా మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలపై కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి, కాపులకనపర్తి, రామచంద్రపురం, ఎలుగూరురంగంపేట, మొండ్రాయి, నల్లబెల్లి, పర్లారిగూడ గ్రామాల్లో ఆయా గ్రామాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ముఖ్య అతిథులుగా చొల్లేటి మాధవరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సమరం ఆసన్నమైందని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు అసమర్ధత వీడి అప్రమత్తం కావాలని నాటి కేసిఆర్ కుటుంబ పాలనలో జరిగిన మోసపూరిత హామీలను ఎండగడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజలకు కల్పించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు వివరించాలని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మిగిలిన హామీలు కూడా ప్రజా ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దంగా ఉందని, గ్రామాల్లో వర్గ విభేదాలు వీడి అందరు కలిసి ఒక కుటుంబ సభ్యులలాగా కార్యకర్త, నాయకుడు అనే బేధాభిప్రాయాలు లేకుండా కలిసి పనిచేయాల్సిన అవసరం ఆసన్నమైందని ఈ సమయాన్ని ఒక ఆయుధంగా మలుచుకొని స్థానిక సంగ్రామంలో పోరాడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్తేజం నింపారు. రాభోయే మూడు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని పూర్తిగా అమలు చేసి తీరుతుందని బిఆర్ఎస్ నాయకులు, చేస్తున్న తాటాకు చప్పుల్ల విమర్శలు పూర్తిగా నిరాదారణమైనవని వారి పాలనలో ఎన్ని హామీలు అమలు చేశారో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఇలాంటి ఊకదంపుడు మాటలు మానుకోవాలని ఈ సందర్భంగా హితువు పలికారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, సోమిడి అంజన్‌రావు, అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, మండల సీనియర్ నాయకులు మునుకుంట్ల మోహన్, మడత కేశవులు, ఇటుకాల వీరయ్య, కరుజుగుత్త గోపాల్, మాజీ తాజా సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, ఎండి.పాషా, మాజీ సర్పంచ్‌లు మైనాల చంద్రయ్య, కిషోర్‌యాదవ్, సంగెం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.పాష, సంగెం మండల మహిళా నాయకులు సంధ్యారాణి, కరుజుగుత్త రమాదేవి, నాయకులు ఇటుకాల సుమన్, మైనాల రవీందర్, గజ్జల ఏలిషా, ఇటుకాల సురేష్, కేర్ల బిక్షపతి, బానోతు మోహన్‌నాయక్, బానోతు ఈర్యనాయక్, కరుజుగుత్త పరమేష్, సోలగూడి ప్రవీణ్, రాంజీనాయక్, పంతులునాయక్, వెంకన్న నాయక్, రంగరాజు మహేష్‌చంద్ర(సన్ని), ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృతి

*తరిగొప్పుల, అక్టోబరు 8 ప్రభాతవార్త :*

గొర్రెల పాకపై కుక్కలు దాడి చేయడంతో 12 గొర్రె పిల్లలు మృతి చెందిన



ఘటన తరిగొప్పుల మండలపరిధిలోని జాల్‌భాయ్ తండా గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గొర్ల యజమాని సభావట్ భీమా తెలిపిన వివరాల ప్రకారం తాను రోజువారీగా గొర్లను మేతకోసం అడవికి తీసుకెళ్లానని, గొర్రె పిల్లలను పాకలో వదిలి వెళ్లగా ఎవరులేని మధ్యాహ్న సమయంలో వీధికుక్కలు గుంపుగా దాడి చేసి 12 గొర్రె పిల్లల్ని చంపివేశాయని బాధితుడు భీమా వాపోయాడు. గొర్లె జీవనాధారంగా బ్రతుకు తున్నానని, ఆర్థికంగా చాలా నష్టపోయానని, ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నాడు.

## జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ

*రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 8*

స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల్లో భాగంగా రాయపర్తి మండలం లోని 1 జడ్పిటిసి 16 స్థానాలకు ఎన్నికలు నామినేషన్లను ఎన్నికల సంఘం వివిధ పార్టీల అభ్యర్థుల నుండి నామినేషన్ల కోరనైనది అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ 9వ తారీకు పదో నెల 2025 నుండి 11 వ తారీకు పదో నెల 2025 గంటల వరకు ఎంపీటీసీ జెడ్పిటిసి ఆశావాహులకు నామినేషన్ల గడువు విధించింది. 12వ తారీకు నామినేషన్ల పరిశీల 15వ తారీకు ఉపసంహరణకు అవకాశం కల్పించారు. ఎన్నికల నిలబడే అభ్యర్థులు ఇది గమనించి స్థానిక రాయపర్తి మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థులు తమ యొక్క నామినేషన్ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

*చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నెలకొంది గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న 60 అనే వ్యక్తి మానసిక స్థితి బాగోలేదని స్థానికులు తెలిపారు దీంతో మంగళవారం రాత్రి ఇంట్లో ఉన్నా పురుగుల మందు తాగి ఆత్మ అత్యాయత్నానికి పాల్పడడన్నారు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడన్నారు మృతుడి భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య

*ఇల్లందు రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త :*

కుటుంబ కలహాల నేపథ్యంలో జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కొమరారం ఎస్సై నాగుల్ మీరా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో ని కోమారారం గ్రామానికి చెందిన చుంచు కృష్ణ (45) వృత్తిరీత్యా మామ కన్ను గ్రామంలో ఉపాధ్యాయ పీటీగా విధులు నిర్వహిస్తున్నాడు.కాగా కుటుంబ కలహాల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




# కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

-పత్తి అమ్మేందుకు రైతు స్లాట్ బుకింగ్ తప్పనిసరి

-రైతులు బ్యాంకు ఖాతాలను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలి

-జిల్లాలో భూపాలపల్లి, కాటారం, చిట్యాల మార్కెట్ పరిధిలో 5 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రావాలని, పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ తెలిపారు. పత్తి అమ్ముకొనుటకు రైతు స్లాట్ బుకింగ్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పత్తి పంటను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లా మార్కెటింగ్, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రవాణా, తూనికలు కొలతలు అధికారులతో పత్తి కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2025-26లో జిల్లాలో



98,260 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, 11,79,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అక్టోబర్ మాసం తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్, డిసెంబర్ నెలల్లో అధికంగా పంట రాక ఉంటుందని వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువగా మార్కెట్‌లో రేటు పలికితే వెంటనే సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు భూపాలపల్లి, కాటారం, చిట్యాల మార్కెట్ పరిధిలో మొత్తం 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పత్తి తేమ శాతం 8% ఉన్నప్పుడు కనీస మద్దతు ధర రూ.8,110/-గా ఉన్నదని చెప్పారు. రైతులు తమ పత్తిని మధ్యవర్తులు లేదా దళారులకు అమ్మకుండా, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికినప్పుడు సీసీఐ కేంద్రాలలో అమ్మాలని సూచించారు. జిన్నింగ్ మిల్లుల్లో నీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని, దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రైతులకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. రైతులు పత్తి పంటను జిన్నింగ్ మిల్లు లేదా పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లే ముందు 'కప్పాస్ కిసాన్ యాప్' ద్వారా తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. "స్లాట్ బుకింగ్ చేయని రైతుల పత్తిని కొనుగోలు కేంద్రంలో స్వీకరించరని స్పష్టం చేశారు. ఈ చర్య రైతుల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండటానికి, జిన్నింగ్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ప్రతిరోజు పరిమిత సంఖ్యలో పత్తి లాట్లు స్వీకరించేందుకు ఉద్దేశించిందని తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి అమ్మవద్దని, ప్రైవేట్ వ్యాపారులు లేదా మధ్యవర్తుల వాగ్దానాలకు లోనుకాకూడదని స్పష్టంచేశారు. పత్తి పంట తేమ శాతంపై కరపత్రాలు, అవగాహన ప్రచారం విస్తృతంగా చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అగ్నిప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు. రైతులు 'కప్పాస్ కిసాన్ యాప్' ద్వారా రిజిస్టర్ అయి, స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తిని అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, జిల్లా అగ్నిపక అధికారి వి.సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, జిల్లా తూనికలు కొలతల అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు యజమానులు, మార్కెట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



కాటారం మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. కాటారం మండలంలోని దామరకుంట గ్రామంలో జిల్లెల పెద్ద రాజలింగన్న, విలాసాగర్ గ్రామంలో రోడ్డబోయిన లక్ష్మి ్మ, దేవరంపల్లి గ్రామంలో రెబ్బ రాజ మల్లక్క వివిధ కారణాలతో మరణించడంతో వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, కుడుదుల రాజబాపు, వూర వెంకటేశ్వరరావు, కొండ గోర్ల వెంకటస్వామి, బాసాని రవి, జక్కు శ్రావణ్, మానెం రాజబాబు, చిట్యాల సమ్మయ్య, జిల్లెల శంకర్, కందికొండ రాజయ్య, ఇప్ప నాగరాజు, మునిమంద మదు,రామ్ శెట్టి రాజు, దుర్గం రాజేష్, దుర్గం సతీష్, ఆకుదారి రాకేష్, ఎండి. మున్న, తూటి మనోహర్, జిముడ వంశీ, కుసుమ బానయ్య, అన్నవేన రవీందర్, బొర్రకుంట రాజయ్య, అన్నవేణ ప్రదీప్, శనిగరం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

-మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి

-అంకుషాపూర్ అంగన్‌వాడీలో ఘనంగా పోషణ మాస వేడుకలు

-గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన

కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మంచి పోషకాలతో కూడిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు, పాలు, గుడ్లు, తదితర ఆహారాన్ని తీసుకోవాలని మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి తెలిపారు. బుధవారం కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సీడిపిఓ రాధిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు, కిషోర బాలికలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 3నుండి 6సంవత్సరాల పిల్లల్ని అంగన్‌వాడీలో చేర్పించాలని అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం జరిపించారు. కార్యక్రమంలో సీడిపిఓ రాధిక రెడ్డితో పాటు ప్రథం ఎన్‌జిఓ సమ్మయ్య, చైల్డ్ ఎన్‌జిఓ, అంగన్‌వాడీ టీచర్‌లు షాహేద బేగం, శ్రీలత, హైమావతి, పుష్పలత, ఆయాలు పాల్గొన్నారు.



## వ్యాధులను అరికట్టేందుకు సమిష్టి కృషితో పని చేయాలి

-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్

-అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

మహదేవపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త



వర్షాకాలం సీజన్‌లో సంభవించే వ్యాధులను అరికట్టడానికి సంసిద్ధంగా సమిష్టి కృషితో పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ అన్నారు. బుధవారం మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డుల పరిశీలన, ఉద్యోగుల హాజరు వివరాలను పరిశీలించారు. అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పలిమెల మండలం ఆస్పిరేషన్ బ్లాక్‌లో ఉన్నందున అన్ని యాక్టివిటీస్‌లో 100% పనిచేసినట్లయితే పలిమెల మండలంలో ఆపరేషన్ బ్లాక్ నుండి అభివృద్ధి కోణంలో నడిచి జనరల్ మండలంగా రూపుదిద్దుకుంటుందన్నారు. 12వారాల లోపు గర్భిణీలను నమోదు, ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీలు, శిశువు తగిన బరువుతో జన్మించడం, రక్తహీనత లేకుండా ఉండడం, క్షయ వ్యాధిపై అవగాహన, రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించడం, తగిన మందుల పంపిణీ చేయడం వంటి ఆరోగ్య సేవలు సకాలంలో అందించినట్లు అయితే ఆస్పిరేషన్ బ్లాక్ నుండి బయటపడే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. తనిఖీల్లో ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ రఘురామ్, డాక్టర్ మల్లిఖార్జున్, డాక్టర్ విజయ్ కుమార్, డిడిఎం మధుబాబు, హెచ్‌వి లక్ష్మి, హెచ్‌ఏ సత్యనారాయణ, ఎన్/ఓ మరియా, ఫార్మ లక్ష్మి, ఏఎన్‌ఎంలు సుజాత, కనకదుర్గ, పద్మదేవి, బూల్య, శైలజ, స్వరూప రాణి, శ్రీలత, ఆదిలక్ష్మి, పుష్ప, లావణ్య, డిఈఓ సౌమ్య, సి/డబ్ల్యులు మల్లీశ్వరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ కండక్టర్ రాజయ్య

-మతిస్థిమితం లేని వ్యక్తికి ఔదార్యం చాటుకున్న వైనం

-కండక్టర్ సేవలను కొనియాడిన ప్రయాణీకులు

మహదేవపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం బస్టాండ్‌లో (కాళేశ్వరం-హన్మకొండ సర్వీస్) రాగానే ఓ మతిస్థిమితం లేని, మాటలు రాని, వినపడని వ్యక్తి బస్ ఎక్కి దిగడం లేదు. డబ్బులు లేక చేతిలో ఓ హ్యాండ్ బ్యాగ్‌తో ఉన్నాడని తెలిపారు. భూపాలపల్లి డిపోకు చెందిన బస్ కండక్టర్ డి.రాజయ్య టికెట్ తీసుకో అనగడంతో ఏమి మాట్లాడడం లేదని తెలిపాడు. మౌనంగా సీటుకు అతుక్కొని కూర్చున్నట్లు తెలిపాడు. దీంతో కండక్టర్ ఆ వ్యక్తి వద్ద ఉన్న బ్యాగ్‌ని వెతకగా ఓ ప్యాకెట్ డైరీ దొరికినట్లు తెలిపాడు. దానిలో అడ్రస్ చూసి డబ్బులు లేకపోయిన కాళేశ్వరం నుండి భూపాలపల్లి వరకు టికెట్ ఇచ్చి తీసుకొస్తూ కొద్ది దూరం వచ్చిన తరువాత ఆ డైరీని మరల చూడడంతో ఓ నెంబర్ కనబడినట్లు తెలిపాడు. అట్టి నెంబర్‌కు ఫోన్ చేయగా ఎత్తక పోవడంతో మరల మరల ప్రయత్నం చేయడంతో ఫోన్ ఎత్తి మా అబ్బాయే మాది ఏటూరునాగారం దగ్గర కమాలపురం అని అతని తల్లి ఫోన్ ఎత్తి చెప్పినట్లు తెలిపారు. బా బాబును ఏదో విధంగా కమలాపురం వచ్చేవిధంగా బస్ ఎక్కించండి అని కంక్టర్‌ను వేడుకున్నట్లు తెలిపారు. దీంతో కాటారం రాగానే మణుగూరు డిపో బస్‌ను గమనించిన భూపాలపల్లి డిపో బస్ కండక్టర్ రాజయ్య బస్ దిగి వచ్చి సదరు మతిస్థిమితం లేని ప్రయాణికుడిని మణుగూరు డిపో బస్ ఎక్కించి కండక్టర్‌కి విషయం వివరంగా చెప్పి కమలాపురంలో దింపమని టికెట్ కొట్టించి మణుగూర్ కండక్టర్‌కి అప్పజెప్పినట్లు తెలిపాడు. దీంతో సదరు కండక్టర్ డి.రాజయ్య సేవలను ప్రయాణికులను కొనియాడారు.

## ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులదే కీలక పాత్ర

దుగ్గొండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



జరుగబోయే ప్రాదేశిక ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులదే కీలక పాత్రని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు ఎంపిడివో లెక్కల అరుంధతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రాదేశిక రెండోవిడుత ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు జోనల్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రవర్తన నియమావళి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఎస్ఐ రావుల రణధీర్‌రెడ్డి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, పులి రఘుపతిగౌడ్, పంచగిరి శివకుమార్, కొండాయిల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, సంతోష్‌కుమార్, కళ్యాణి, వసుమతి, యాదలక్ష్మీ, రజిత, కవిత, స్పందన, ఎస్.కె.యాస్మిన్, సతీష్‌కుమార్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని శివాజీనగర్ గ్రామానికి చెందిన బోల్ల ఎల్లమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ప్రార్థివ దేహానికి బిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, సింగతి కార్తిక్, తోటకూరి రాజు, మాలగాని రామారావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన పాలకులు ఇంత వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, ముదురకోల కృష్ణ, తోటకూరి రాజు, కొండ్లె శ్యామ్‌సుందర్, లక్ష్మణ్, బాబు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని, ఎంత మందికి నోటీసులు ఇచ్చారని, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీల నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహశీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిద్ అలీ, రమేష్, కృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీలు మరిచిన ప్రభుత్వానికి పతనం తప్పదు

-మాజీ ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



ఇచ్చిన హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. వంద రోజుల్లోనే అమలు చేస్తామన్న హామీలు నేటికి 700 రోజులు గడిచినా అమలు కాలేదన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను మహిళలను యువకులను విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరుగలేదన్నారు. ప్రభుత్వానికి హంగు ఆర్భాటాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్, సొసైటి చైర్మన్లు చింతకింది వంశీ, మురహరి రవి, మాజీ జడ్పిటిసి పత్తినాయక్, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీకి వాసుల ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



చెన్నారావు పేట మండల కేంద్రంలోని ఆదర్శ కాలనీవాసులు బుధవారం బాధిత కుటుంబానికి అండగా నిలిచారు కాలనీకి చెందిన అల్లాడి చిన్న భద్రమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే ఈ మేరకు ఆదర్శనగర్ కాలనీవాసులు రూ.12000/ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించి మనోధైర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమంలో కాలనీవాసులు మాట్లాడుతూ తాము ఆదర్శంగా ఉంటూ చేదోడువాదోడుగా అందరం ఐక్యంగా ఉండి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## కుక్క కాటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వైద్యాధికారి డాక్టర్ సరోజ

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



కుక్క కోతి వంటివి కరవడం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని డాక్టర్ సరోజ అన్నారు. ఇటీవల వీరి బాధితులు ఎక్కువగా అవుతున్న నేపథ్యంలో బుధవారం వైద్యాధికారిని మాట్లాడుతూ కరిచిన వెంటనే రన్నింగ్ టాప్ కింద 15 నుండి 20 నిముషాల పాటు సబ్బుతో కడుగాలని కరిచిన గాయం పైన ఎలాంటి కట్టు కట్టకుండా చూడాలన్నారు. ప్రజలు సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని అరికట్టి మరణాలు సంభవించ కుండా చూడవచ్చుని తెలిపారు. కుక్క, కోతితో పాటు పిల్లి ఎలుక కరిచిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదిస్తే అంటి రేబిస్ టీకాలు వేస్తున్నామని తెలిపారు. గత నెలలోనే కుక్క కాటుతో 22 మందికి, కోతి కాటుతో 23 మందికి, ఎలుక కాటుతో 5 గురికి, పిల్లి కాటుతో ముగ్గురికి మొత్తం 53 మందికి టీకాలు వేసినట్లు తెలిపారు. అక్టోబర్ నెలలో కూడా కేసుల సంఖ్య బాగా పెరిగిందని ప్రజలు కూడా వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నెక్కొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి మాజీ వార్డ్ మెంబర్ జక్కుల సారయ్య అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సింగారపు అనిల్, గాలి రాజు, సింగారపు దిలీప్, సింగారపు తరుణ్, జక్కుల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి రంజిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు కోశాధికారి కెవి సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, సీతారాంపురం నాయకులు కట్కూరి కొండల్ రెడ్డి, జక్కుల రాజు, కత్తుల సురేందర్, కోల వెంకన్న, జక్కుల రవి, సింగారపు ప్రవీణ్, కంచరదాసు, రెడ్లవాడ మాజీ ఎంపీటీసీ రవి, చంద్రయ్య, గోపతి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,






గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డి పి ఓ దేవ్ రాజ్, ఆర్వోలు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్






ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని తెలిపారు. జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 జడ్పీటిసి, 30 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలోనే జడ్పీటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎంపిటిసి ఎన్నికల కోసం 14 రిటర్నింగ్ అధికారులను, జడ్పీటిసి ఎన్నికల కోసం 05 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో మొదటి విడత జరుగనున్న జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్లు స్వీకరణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తహ సీల్దార్‌లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5 జడ్పీటిసి, 30 ఎంపిటిసి స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో ఏటూరు నాగారం, కన్నాయి గూడెం, వెంకటాపురం, వాజేడు, మంగపేట, మండలాలకు జరుగ నున్నట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి విరుద్ధ చర్యలు చోటు చేసుకోకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లుతో శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులు అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ , రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది ఫౌండేషన్ ఆర్థిక సహాయం

కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త,

ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన బత్తిని సత్తయ్య మాతృమూర్తి కుటుంబాన్ని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నర్సింహా గౌడ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకొని, మానవతా దృక్పథంతో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, పొడిచేటి సైదులు గౌడ్, పోగుల అంజయ్యగౌడ్, యర్కల మల్లేష్ గౌడ్, అయితగోని సైదులుగౌడ్, మద్దెల శివ గౌడ్, ఎర్ర రవి, మాతంగి సైదులు, అంతటి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి... ఆర్థిక సాయం అందించి

చిట్యాల రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన నకిరేకంటి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ బుధవారం పార్టీ శ్రేణులతో కలసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆపార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.5,500 నగదును మృతుడి కుమారుడు నకిరేకంటి సైదులుకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోనేటి రాములు, గ్రామశాఖ నాయకులు రూపని ఇద్దయ్య, శిరస్సు హన్మయ్య, రుద్రారపు పార్వతమ్మ, లోడే విష్ణుమూర్తి, మామిడి గణేష్, మెట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఎంసీ, క్యూసెక్కుల మధ్య తేడా తెలుసా?

చిట్యాల రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :

కుండపోత వర్షాలతో నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. అన్ని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. ఈ క్రమంలో ప్రాజెక్టుల నుంచి నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తూ ఉన్నారు. వర్షాలు భారీగా కురిసే సమయంలో నదులకు, ప్రాజెక్టులకు వరద పోటెత్తినప్పుడల్లా టీఎంసీ, క్యూసెక్కు అనే పదాలు తరచుగా వాడుతుంటారు. నీటి నిల్వ గురించి మాట్లాడినప్పుడు టీఎంసీలలో, నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో గురించి మాట్లాడితే క్యూసెక్కులలో చెప్పాలి. కానీ చాలా మందికి ఈ రెండింటి అర్థం, వాటి మధ్య తేడా చాలా మందికి తెలియదు. మరి అవేంటో ఏంటో తెలుసుకుందాం..

### టీఎంసీ అంటే ఏమిటి?

జలాశయాల్లో నిల్వ ఉన్న నీటి పరిమాణాన్ని సూచించే ప్రమాణం టీఎంసీ (థౌజండ్ మిలియన్ క్యూబిక్ ఫీట్). అంటే వెయ్యి మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు దానినే ఒక టీఎంసీ అంటారు. ఒక టీఎంసీలో సుమారు 2,831 కోట్ల లీటర్ల నీరు ఉంటుంది.

### క్యూసెక్కు అంటే ఏమిటి?

ప్రాజెక్టులు, కాలువల్లో నీటి ప్రవాహ వేగాన్ని సూచించే ప్రమాణం క్యూసెక్కు (క్యూబిక్ ఫీట్ పర్ సెకండ్). దీని అర్థం సెకనుకు ఒక క్యూబిక్ అడుగు నీరు ప్రవహించడం. ఒక క్యూసెక్కు నీరు ఒక్క నిమిషం ప్రవహిస్తే సుమారు 1,699 లీటర్లు వెళ్తాయి.

### టీఎంసీ – క్యూసెక్కుల సంబంధం:

ఒక జలాశయంలోకి 24 గంటలపాటు 11,574 క్యూసెక్కుల నీరు వస్తే, అది ఒక టీఎంసీ నీటికి సమానం అవుతుంది. అందువల్ల నిల్వ నీటిని టీఎంసీల్లో, నీటి ప్రవాహాన్ని క్యూసెక్కుల్లో కొలుస్తారు.

## నరసింహ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 08** మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన దొడ్డి నరసింహ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్రెడ్డి ఆన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం తెలిపారు. నివాళులర్పించిన వారిలో చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్లబాలకృష్ణ, గాదె లింగయ్య, మాల్గ లింగస్వామి, చీర రమేష్, దయ్యాల స్వామి, దయ్యాల శంకర్, మోటి ప్రవీణ్, మనీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీటీసీ ఆకుతోట రాజక్క చంద్రమోళి కుమార్తె రుచిత ప్రశాంత్ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోనేరు నగేష్, గండి కుమార్,జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ ఎంపీటీసీ ఆరెందుల కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ సూరం రమేష్, మాజీ ఉపసర్పంచ్ నల్లెల్ల ప్రభాకర్, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, కన్నంపల్లి బాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్, వాంకుడోత్ రాందాస్, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, కొనికంటి ప్రశాంత్, మేకల రాజు, యారా కుమారస్వామి, పాడియా చంటి, సునావత్ రాజశేఖర్, కోడిపాక మహేందర్, అరెపెల్లి కిషన్, కన్నంపల్లి రాజు, మగ్గి అంకుష్, బుట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలి

**రామిండ్ల రాజేందర్**

ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండల జెడ్పిటిసి టికెట్ తనకి ఇవ్వాలని రామిండ్ల రాజేందర్ కోరుతున్నారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న రాజేందర్, జడ్పిటిసి ఎస్సి రిజర్వ్ కావడంతో టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు .వెంకటాపూర్ మండల శాఖ లో ఉన్న సీనియర్నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు మండలంలో నుండి జిల్లాలో నాయకులుగా ఉన్న పెద్దలు అవకాశం గెలిపించాలని కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసహాయం

ప్రభాతవార్త ఏటూరు నాగారం అక్టోబర్ 8:

మండలంలోని షాపెల్లి గ్రామానికి చెందిన మాదరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమాని ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందించారు .అనంతరం చల్పాక గ్రామానికి చెందిన ఊకే కృష్ణారావు గత కొద్ది రోజుల క్రితం పిడుగుపాటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గారు, పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ , కాకులమర్రి ప్రదీప్ , తాదూరి రఘు, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోట నరసింహులు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, మాదరి చంద్రమోళి, మాదరి రాంబాబు, మాదరి చిరంజీవి, రాజు, చల్పాక గ్రామ కమిటీ అధ్యక్షులు బోడ శంకర్ , కుదురుపాక కృష్ణ,ఆలం స్వామి, మడప శంకరయ్య,ఈసం జానకమ్మ, కర్ర వెంకటేష్,ఆలం సబిత, అట్టం సత్యనారాయణ,అంతటి సంతోష్, శివుడు,సకినాల రాకేష్,కోడిప బాబురావు,కోరం సుధాకర్,కర్ర గోపి,బండెల ప్రవిన్,కర్ర మహేష్,పడిదల నరేష్,సకినాల నవిన్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత సత్తా చాటాలి

**కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన, అభ్యర్థులను గెలిపించుకుందాం ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం**

**రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్,**

గోవిందరావుపేట ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు, బుధవారం నాడు గోవిందరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ , జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి లు హాజరై స్థానిక సంస్థ ఎన్నికల్లో యువత సత్తా చూపించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో అవలంబించిన వ్యూహాలను. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను, బిఆర్ఎస్, పార్టీ చేసిన అవినీతి అక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయవలసిందిగా కోరారు. అలాగే జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఉన్న ప్రాముఖ్యత మరియు ఎన్నికల్లో పోటీ చేసేటటువంటి యువతకు, అభ్యర్థులకు ప్రతి కార్యకర్త సహకారం అందిస్తూ, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, యువత ఉత్సాహంగా పనిచేసే రాబోయే రోజుల్లో మంచి పదవుల్లో ఉంటారని అన్నారు . అదేవిధంగా నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుమన్ రెడ్డి మాట్లాడుతూ, సీతక్క మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్న బీజేపీ, బి.ఆర్.ఎస్ నాయకులకు ఈ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని డిమాండ్ చేస్తూ,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉన్నది కావున ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకుల సత్తా చూపించాలి అని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, జక్కు రణదీప్ గౌడ్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి, యూత్ గ్రామ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

## మొల్ల స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్08 ః

మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో మొల్ల స్వచ్ఛంద సేవాసంస్థ సేవలు అభినందనీయమని మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి, సీఐ పాటి నాగబాబు, మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్లు అన్నారు. మణుగూరు జడ్పీబాలికల ఉన్నతపాఠశాలలో మొల్ల స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు డిక్షనరీలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు. పిల్లల అవసరాల కోసం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు గంగాధర వీరయ్య, సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్రావు, బీరం సుధాకర్రెడ్డి, పొలిచలం గీత, తమ్మిశెట్టి సాంబశివరావు, నీమ్మనగోటి వీరయ్య, అనిత, మల్లయ్య, నర్సింహారావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, జ్యోతి, దేవమణి, తరంగిణి, సత్యనారాయణ, రాజకుమారి, నర్సారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## వెంకటాపురం ఎంపీడీవో గా పాదిలి శ్రీనివాస్

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:.



వెంకటాపురం మండలం ఎంపీడీవో గా పొదిలి శ్రీనివాస్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు ప్రస్తుత ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అనారోగ్యంతో సెలవులపై వెళ్లడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగపేట మండలం పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పొదిలి శ్రీనివాసు ను వెంకటాపురం ఎంపీడీవో గా నియమించారు బుధవారం నాడు వెంకటాపురం ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు అధికారులు ప్రజా ప్రతినిధులు మరియు సిబ్బంది పొదిలి శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు

## విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసరలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువకుడు విద్యుత్ షాకుకు గురై మృతి చెందిన సంఘటన పసర గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బహుగుడా యాదవ్, (21)వ సంవత్సరం తండ్రి పేరు బియా యాదవ్, వెల్డింగ్ వృత్తిపట్ల,భారత రైస్ మిల్లు లో నూతన నిర్మిస్తున్న గోదాం పనుల కోసం వెల్డింగ్ పనులు చేస్తున్నా, క్రమంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో విద్యుత్ షాక్ కొట్టింది. అతని వెంట ఉన్న తోటి మిత్రులు గమనించి చికిత్స కోసం, స్థానిక హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధించారు.

## మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సాయం

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**

మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 8

మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెసు మండలకమిటి పరమార్శించింది. మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అధ్వర్యంలోబుధవారము అనగా ఈరోజున తాడ్వాయి మండలం , ఇందిరానగర్ గ్రామానికి చెందిన ఇరబోయిన ప్రమీల ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి , వారి దశ దిన కర్మకు ఆర్థిక సహాయం అందించిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి , తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ , ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చు పటేల్ , మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు , మాజీ ఫీఏసీఎస్ చైర్మన్ పాక సాంబయ్య , మాజీ బ్లాక్ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , మాజీ మండల అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి , మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి , రంగారబోయిన జగదీష్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వావిలాల రాంబాబు , వడ్డెర సంఘం అధ్యక్షుడు వీరబాబు , గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ , మండల నాయకులు రాజిరెడ్డి , జైపాల్ రెడ్డి , అలెం సాంబయ్య , ద్యాగల కిరణ్ , సంఘం రాము , కల్లెబోయిన రాజన్న , మహిళ నాయకురాళ్లు పాయం కవిత , కోర్నిబెల్లి సావిత్రి , తదితర నాయకులు పాల్గొన్నారు.



## మనువాధిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

..హసన్ పర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త.

భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సిజేఐ బిఆర్ గవాయ్ పై మనువాధ ముసుగులో ఉన్న లాయర్ రాకేష్ కిషోర్ దాడి చేయడం మూమ్మాటికి భారత రాజ్యాంగం పై చేసిన దాడిగా పరిగణించాలని, మనువాధిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ పేర్కొన్నాడు. హనుమకొండ జిల్లా డి బి ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ తో కలిసిబుధవారం దేవన్నపేట అంబేద్కర్ విగ్రహం వద్ద డి బిఎఫ్ ఆద్వర్యంలో సి జే ఐ బీఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ బిజెపి పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, సాక్షాత్తు మన దేశ సుప్రీంకోర్టు న్యాయస్థానంలో మనువాధ గుండ అయిన రాకేష్ కిషోర్ దాడికి ప్రయత్నించడం యావత్ భారతదేశం మొత్తం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. న్యాయవ్యవస్థలో సైతం కుల రక్కసి




తాండవీస్తూ బూసలు కొడుతూ నాట్యం చేస్తుందని, కులరక్కసిని కుకటి వేళ్ళతో పెకిలించి, ఈ మనువాధ వ్యవస్థకు ఘోరికట్టాలన్నారు. కాషాయికరణ పేరుతో కొన్ని శక్తులు అరచాకాలు చేస్తూ, మతాన్ని పెంపోందిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ 65 వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్, రజక సంఘం నాయకులు పోలేపల్లి సదానందం, డిబిఎఫ్జిల్లా నాయకులు సుందర్, రాజు, చుంచు కృష్ణ, పవన్ రాజు, కుమారస్వామి, సందేల పాల్సన్, చంటి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన మాజీ వార్డ్ మెంబర్ పార్థివదేహానికి నివాళి



ధర్మసాగర్ అక్టోబర్ 8 (ప్రభాతవార్త)

:భుధవారం ధర్మసాగర్ మండలంలోని మల్లక్ పల్లి గ్రామంలో తాజా మాజీ వార్డు సభ్యురాలు బైరపాక అనసూయ అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ ధర్మసాగర్ మండల అధ్యక్షుడు మల్లక్ పల్లి తాజా మాజీ సర్పంచ్ మునిగెల రాజు ముదిరాజ్ మల్లక్ పల్లిలోని అనసూయ ఇంటిని సందర్శించి అనసూయ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని అనంతరం తనవంతుగా ఆ కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు దాసరి సుధాకర్ బైరపాక సామెల్ మాజీ చెక్ పవర్ శాగంటి శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు ఓదెల సంపత్ దర్శనాల నవీన్ కానూరి రాజు తాటికాయల యాదమ్మ బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు తాటికాయల కొమురయ్య బైరపాక కనుకస్వామి దర్శనాల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఐఏఎస్ అధికారి

పరకాల, అక్టోబర్ 8 (ప్రభాత వార్త)



మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరికి పండ్ల నరహరి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమా దంలో కాలు కోల్పోయి, ఇబ్బం దులు పడుతున్న వ్యక్తి కృత్రిమ కాలు అమర్చుకోడానికి సహకరించారు. పరకాల పురపాలక సంఘం విలీన సీతారాంపురం గ్రామానికి చెందిన గునిగంటి పైడి కి ప్రమాదవశాత్తు ఎడమ కారు విరిగిపోగా కృతిమ కాలు కోసం ఆలయ ఫౌండేషన్ సభ్యులు కీర్తి నాగార్జున, సురేష్ లను సంప్రదించగా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో కృత్తిమ అవయవం ఉచితంగా అందించారు. ఐఏఎస్ నరహరి కి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల హాజరు కోసం ఉపాధ్యాయుల ఆరాటం

ఇల్లంతకుంట,ప్రభాతవా

కళాశాలకు రాని విద్యార్థులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు బుధవారం చైతన్య కార్యక్రమం చేపట్టారు. ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం నేతృత్వంలో ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ప్రత్యేక చైతన్య కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల హాజరును పెంచే దిశగా అవగాహన కార్యక్రమం చేపట్టి, పరిసర గ్రామాల్లో విద్యార్థుల ఇంటింటి బాట నిర్వహించారు. తొమ్మిది గ్రామాలను సందర్శించి, తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలిసి పిల్లలను కళాశాలకు పంపించాలని కోరారు.

## హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

పరకాల అక్టోబర్ 8 (ప్రభాత వార్త)

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ కు కేటాయించిన బియ్యాన్ని స్వాహా చేసిన ప్రభుత్వ బిసి బాలుర కళాశాల వార్డెన్ అందె రవి పై చర్యలు తీసుకోవాలని బుదవారం మంత్రుల నివాసంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహంలో అవినీతికి పాల్పడుతున్న వార్డెన్ అంతే రవి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కలెక్టర్కి వినతిపత్రం అందజేశామన్నారు. బీసీ బాలుర వసతి గృహాల్లో హాస్టల్ వార్డెన్ 12 క్వింటాళ్ల బియ్యం ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతూ పట్టుబడ్డారన్నారు. అవినీతికి పాల్పడుతున్న హాస్టల్ వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరగాలని, అవినీతికి పాల్పడుతున్న అధికారులను బయటికి తీసి, వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతి వార్డెన్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఆర్టీసీ లక్కీడ్రా విజేతలు వీరే



అక్టోబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:దసరా పండుగ సందర్భంగా టీజీఎస్ఆర్టిసి సంస్థ ఎం.డి. ఆదేశం ప్రకారం ది 27. 9. 2025 నుండి ది 6. 10. 2025 వరకు టి జి ఎస్ ఆర్ టి సి లో ఆర్టీసీ సెమి డీలక్స్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసి, మరియు అన్ని ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల కొరకు వరంగల్ రీజియన్ పరిధిలో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని ఆర్టీసీ గతంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసింది. దాన్ని పురస్కరించుకొని పై బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులు తమ యొక్క టికెట్టు వెనుక పేరు, అడ్రస్, సెల్ నెంబర్ రాసి అన్ని బస్టాండ్ లలో ఆర్టీసీ ఏర్పాటుచేసిన లక్కీ డ్రా బాక్సులలో టికెట్లు వేయమని తెలియజేయడంతో దాని ప్రకారం 27. 9. 25 నుండి 6. 10. 2025 వరకు పై బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులు తమ టికెట్లను లక్కీ డ్రా బాక్స్ లో వేయడం జరిగింది . ఆ లక్కీ డ్రా బాక్సులను గతంలో ప్రకటించిన విధంగా బుధవారం మధ్యాహ్నం లక్కీ డ్రా విజేతలను ముగ్గురిని హనుమకొండ బస్టాండ్ లో హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన సమక్షంలో డ్రా తీయడం జరిగింది. డ్రాలో గెలుపొందిన వారి పేర్లు సీతారెడ్డి ప్రకటించారు. మొదటి బహుమతి 4. 10. 2025 న జనగాం డిపో డీలక్స్ బస్సులో ప్రయాణించిన కరిష్మాకు ఫస్ట్ ప్రైజ్ 25000 వేలు రాగా, రెండో బహుమతి 2. 10. 2025 న జనగాం డిపో డీలక్స్ బస్సులో ప్రయాణించిన కతీజ కి 15 వేల రూపాయలు బహుమతి వచ్చాయి, 25. 9. 2025 న వరంగల్ 1 డిపో డీలక్స్ బస్సులో ప్రయాణించిన నవదీప్ కు మూడవ బహుమతి 10 వేల రూపాయలు వచ్చిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, వరంగల్ 1 డిపో మేనేజర్ పుప్పాల అర్పిత, వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచందర్, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏ.పీ. కుమార్, సెక్యూరిటీ ఏఎస్ఐ సాంబయ్య, సెక్యూరిటీ హెడ్ గార్డ్ బాసాని రవి, మరియు ఆర్టీసీ సిబ్బంది,, సెక్యూరిటీ సిబ్బంది, బస్టాండ్ లోని ప్రయాణికులు పాల్గొన్నారు.




## వాహనాలు నడుపుతున్న మైనర్లు

( పరకాల ప్రభాత వార్త )

పరకాల పట్టణంలో మైనర్లు వాహనాలు నడపడం కొత్తేమీ కాదు. సైకిల్ తొక్కడం వస్తే చాలు ద్విచక్ర వాహనం నుంచి నాలుగు చక్రాల వాహనం దాకా నడిపేస్తున్నారు. బాల్యం నుంచి యవ్వనం దశలోకి వెళ్లే వయసు ఉన్న మైనర్లు అతివేగంతో ఆగమాగంగా వాహనాలు నడిపేస్తున్నారు. ఇక్కడ మేల్, ఫిమేల్ అనే తేడాలు లేవు. క్లచ్ పట్టామా.... గేరు వేసామా.. అనేదే ముఖ్యం. కూరగాయల మార్కెట్, నిత్యవసర సరుకుల షాపులకు, మటన్, చికెన్, చేపలు తేవడానికి ఈ మైనర్ లే వాహనాలు నడుపుకుంటూ వెళ్తుంటారు. పరకాల పట్టణ వ్యాప్తంగా సిసి కెమెరాలు అమర్చినప్పటికీ అవి గుర్తించని వైనం ఇది అని అనుభవజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్ అనే దాని మీదనే దృష్టి సారిస్తున్నారనే నింద కూడా ఉంది. కేసుల సంఖ్య పెంచుకోవడానికని అపవాదు వినబడుతోంది. బహిరంగ ధూమపానం అరికట్టడంలోనూ విఫలం అయ్యారనే అపవాదు పోలీసుల మీద లేకపోలేదు. పరకాల ప్రాంతంలో మైనర్ డ్రైవింగ్ పై పోలీసులు దృష్టి సారించినట్లుగా ఒక ఉదంతం కూడా లేదని జనం విమర్శిస్తున్నారు. సినిమాలలో కనిపించే దృశ్యాలను అనుకరించే విధంగా మైనరులు వాహనాలు నడుపుతున్నా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శిస్తున్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం.... అది ఏది అని జనం ప్రశ్నిస్తున్నారు.

## పాఠశాలల బకాయిలు విడుదల చేయాలి

పరకాల అక్టోబర్ 8 (ప్రభాత వార్త)



తెలంగారాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ పాఠశాలలకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ దళిత, గిరిజన పేద వర్గాల పిల్లలకు ప్రయివేట్ పాఠశాల లో నాణ్యమైన విద్యను అందించే లక్ష ్యంతో బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా గత అనేక ఏండ్లుగా వేలాదిమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం రెండేండ్లుగా ఫీజులు చెల్లించకపోవడంతో స్కూళ్ల యాజమాన్యాలపై ఆర్థిక భారం పడుతోందనీ, విద్యార్థులను స్కూళ్లల్లోకి రానీయకుండా నిరాకరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 180 ప్రయివేటు స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 26 వేల మంది చదువుతున్నారనీ, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా తక్షణం ప్రయివేటు స్కూళ్లకు చెల్లించాల్సిన రూ.154 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేష్ విజయ్ అన్వేష్ రాకేష్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## తార యూట్యూబ్ పోస్టర్ ఆవిష్కరనీలాంటి అమ్మాయి

## సాంగ్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే:కుంభం

భువనగిరి రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త :

ప్రజలకు అర్థమయ్యే రీతిలో కొత్త కొత్త పాటలను రూపొందించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తారయూట్యూబ్, తార ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం నూతనంగా రూపొందించిన నీలాంటి అమ్మాయి యూట్యూబ్ సాంగ్ పోస్టర్ ను హైదరాబాద్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కళాకారుడు తమ నైపుణ్యాలను పెంపోదించుకోవాలని సూచించారు. తెలుగుతనం ఉట్టిపడే రీతిలో కొత్త కొత్త పాటలను సృష్టించి మంచి గుర్తింపు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ అలకనంద, ప్రొడక్షన్ మేనేజర్!!సింగర్ ప్రభాకర్, సాంగ్ కాన్సెప్ట్, కొరియో గ్రాఫీ కపిల్ మాస్టర్, పిఏపి ఆర్యన్, సాయికిశోర్, అసిస్టెంట్ డాన్స్ మాస్టర్ భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారక్క తల్లుల ప్రేరణతో లోగోలో జ్ఞానదీపం వెలుగులు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



సమ్మక్క-సారక్క తల్లుల త్యాగం, ధైర్యం, సేవా భావం,జ్ఞానం, సమానత, చైతన్యం పట్ల ప్రేరణను ఇస్తాయని, లోగో లో ప్రతిబింబించిన ఆదివాసి ప్రజల సంప్రదాయాలు, గౌరవం, ప్రకృతిపట్ల కృతజ్ఞత, జ్ఞానమనే దీపం, సమాజాన్ని చైతన్యవంతం చేయాలనే విశ్వవిద్యాలయ దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని కేయూ జంతుశాస్త్ర విభాగం ఆచార్యులు ఆచార్య ఈసం నారాయణ తెలిపారు. లోగోను రూపొందించడంలో సృజనాత్మకత, సాంస్కృతిక అవగాహన, శాస్త్రీయత, లోగోకు ప్రత్యేకమైన ప్రాణం పోసాయని, విశ్వవిద్యాలయ ఆత్మను ప్రతిబింబించేలా, ఆదివాసి ప్రజల సాంస్కృతిక మూలాలను జ్ఞాన కాంతితో మేళవించి ప్రతిభ తో ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆదివాసి సంస్కృతిని పరిరక్షిస్తూ, సమానత, సాధికారత, మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు లోగోలోని ఆత్మను మనసులో దాల్చిజ్ఞానం ద్వారాశక్తి, శక్తిద్వారా సేవ, సేవద్వారా సమాజ మార్పు" అనే భావనతో ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా లోగో కమిటీ మెంబర్గా అవకాశం కల్పించిన సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య వైఎల్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశం లో అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులు సరియైన జీతాలు పొందలేక అర్ధాకలితో ఆరు నెలల జీతాలు మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ అర్హతలు కలిగి ఉన్నప్పటికీ వేతనాలలో మాత్రం విచక్షణ ఉందని వాపోయారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను యూనివర్సిటీ అధికారులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డిని రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రంను కలిసి సమస్యలు ఏకరువు పెట్టగా మీ సమస్యలు పరిష్కరించడానికి మావంతు ప్రయత్నం చేస్తున్నామని అదేవిధంగా అధ్యాపకుల పదవి విరమణ వయస్సు రెగ్యులర్ కాంట్రాక్టు అధ్యాపకులతో సమానంగా 65సంవత్సరాల వరకు పార్ట్ టైం అధ్యాపకులకు కూడా పొడిగింపు కొనసాగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేయాలనేది రొటీన్గా జరిగే పని అయినప్పటికీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా కన్వర్షన్ చేసే విషయంలో పార్ట్ టైం అధ్యాపకుల సమస్య రాష్ట్ర వ్యాప్త సమస్యగా చూపెట్టడానికి ప్రయత్నం చేస్తూ పార్ట్ టైం అధ్యాపకులను కన్వర్షన్ చేయకుండా ఆపుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ శ్రీధర్ బుర్ర. డాక్టర్ నివాస్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుతో ఆర్ట్స్ కాలేజీ ఎంఓయు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుతో మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎంఓయు) చేసుకున్నామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఎంఓయు ద్వారా ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నగరంలో హనుమకొండ పోస్ట్ ఆఫీస్లలో పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ఇంటర్షిప్ పొందే అవకాశం కలుగుతుందన్నారు. భారత ప్రభుత్వంతో ఆమోదింపబడ్డ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ డిహెచ్ఎస్ హనుమకొండ బ్రాంచ్ ద్వారా ఈ ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్. జితేందర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్, ప్రమోద్, సీనియర్ మేనేజర్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్,డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ఎ.సరిత, డాక్టర్ బి.సరిత, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ గిరి పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాలగోపాల్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :**




21వ శతాబ్దపు ప్రత్యేక వ్యక్తి.. బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కే.బాలగోపాల్ అని హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కృష్ణదేవరావు అన్నారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్ హాల్లో బుధవారం నిర్వహించిన డాక్టర్ బాలగోపాల్ 15వ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో బాలగోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, అతిథులను ఉద్దేశించి స్మారక ఉపన్యాసం చేశారు. ఎన్నో ఆర్టికల్స్, కేసులను ఉదహరించారని, రాజ్యాంగవాదం లోతైనదని, రోజువారి వ్యవహారాలలో రాజ్యాంగ వాదం ఉందన్నారు. పవర్ రెగ్యులేట్ కావాలని,నేర నియంత్రణ, నేర ప్రక్రియ మధ్య సంఘర్షణ ఉందన్నారు. చట్ట సంబందిత వ్యక్తుల, పోలీస్ వ్యక్తుల మధ్య సంఘర్షణ ఉందన్నారు. క్రిమినల్ జస్టిస్ నిర్వహణలో పోలీస్ మొదటి ఏజెన్సీ అని, నేర నియంత్రణ చట్టం కాగితలపైనే అన్నారు. ఆచార్య జి. హరగోపాల్ మాట్లాడుతూ బాలగోపాల్ ధృక్పదం సమాజం కేంద్రంగా ఉంటుందన్నారు. నేటి యువత ఆయన స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య వి.ఎస్. ప్రసాద్, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి మాట్లాడారు. అనంతరం డాక్టర్ బాలగోపాల్ రచనలకు సంబందించిన పుస్తకాలను విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధలయంకు బాలగోపాల్ సతీమణి వసంతలక్ష్మి అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం స్మారక ఉపన్యాస కర్తను సభకు పరిచయం చేయగా, కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, అతిథులు పాల్గొని బాలగోపాల్కి నివాళి అర్పించారు.

# విద్యుత్ బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేయాలి

## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్

**అక్టోబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



మంగళవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జోనల్ స్థాయి వర్క్ షాప్ హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ వర్క్ షాప్ కి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీరాంజనేయులు, వి. ఎస్. రావు లు హాజరైనారు. ఈ సందర్భంగా డిపోలలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి డిపో మేనేజర్ లకు వినతిపత్రం లు ఇవ్వాలని సూచించారు. పని భారం తగ్గించాలని, ముఖ్యంగా విద్యుత్ బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసేలాగా విధానం మార్చి నిర్వహించాలని, 2017 పిఆర్సి ఏరియర్స్, గ్రాడ్యుటి వెంటనే విడుదల చేయాలని, ఆర్థికపరమైన అంశాలు 2021, 2025 పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, హైయ్యర్ పెన్షన్ లో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి , జిల్లా సిఐటియు కార్యదర్శి రాగుల రమేష్, సిఐటియు ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎస్ డబ్ల్యూ ఎఫ్ జోనల్ కార్యదర్శి లింగమూర్తి, జోనల్ అధ్యక్షులు రామ్ చందర్, జోనల్ ఉపాధ్యక్షులు మల్లయ్య, జోనల్ సహాయ కార్యదర్శి ఎం. రాజయ్య, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లయ్య, ఉపేంద్ర చారి మరియు రాష్ట్ర, జోనల్, రీజియన్ నాయకులతోపాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.




# సిజెఐపై దాడికి ధర్నా

**భీమదేవరపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



సీజే పై దాడికి నిరసనగా ప్రజా సంఘ నాయకులు ధర్నా చేపట్టారు. బుధవారం రోజున దళిత సంఘ, ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై నల్ల బ్యాడ్జీలు ధరించిధర్నా చేపట్టి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచేలా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి చేయడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేత గ్యల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చె ప్యాల ప్రకాష్ హుస్నాబాద్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, ఆదరి శ్రీనివాస్ రేణిగుంట్ల బిక్షపతి, శేఖర్, తాడూరు చిరంజీవి, ఏదలపురం తిరుపతి, మ0చాల రమాదేవి, అంబాల చక్రపాణి, బొల్లంపల్లి ప్రకాష్ తదితర ప్రజాసంఘాల ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.


# నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లనుతనిఖీ

## "జిల్లా ప్రత్యేక అధికారి " డి. సురేష్


**ప్రభాతవార్త గీసుగొం డ**



గీసుకొండ మండలంలో గీసుకొండ మండలం 9 ఎంపీటీసీ స్థానాలకు ఒక జెడ్పిటిసి స్థానానికి రేపు 9వ తేదీన నామినేషన్ల స్వీకరణ తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. దానికిగాను గీసుకొండ ఎంపీడీవో ఆఫీసులో తగిన ఏర్పాట్లను చేయనైనది. దానిని పర్యవేక్షి ంచడానికి మన వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ డి. సురేష్ మండలానికి విచ్చేశారు. మండల్ ఎంపీడీవో కృష్ణవేణి నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాటు చేసిన వి అన్ని పరిశీలించారు. అక్కడినుండి మండలంలోని కొన్ని రెవెన్యూ గ్రామాలలో ఎలక్షన్లను నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి తగిన సౌకర్యాలు ఉన్నాయా లేవా అని చూశారు.



| | | | |
|---|---|---|---|
| 4. | ఊకల్ | BC (స్త్రీ) | కోనాయమాకుల మరియపురం ఊకల్ |
| 5. | శాయంపేట | BC (స్త్రీ) | శాయంపేట |
| 6. | వంచనగిరి | BC (స్త్రీ/పు) | వంచనగిరి |



| | | | |
|---|---|---|---|
| 7. | ఎలుకుర్తి | SC (స్త్రీ) | ఎలుకుర్తి ఆరెపల్లి |
| 8. | కొమ్మాల | ST (స్త్రీ/పు) | అనంతారం కొమ్మాల సూర్య తండా |
| 9. | విశ్వనాధపురం | అన్ రిజర్వ్డ్ (స్త్రీ) | విశ్వనాథపురం నందానాయక్ తండా దస్రు తండా |

## ఫుడ్‌సేఫ్టీ అధికారి ఆకస్మిక తనిఖీలు

**జనగామ టౌన్, అక్టోబరు 8 (ప్రభాతవార్త) :**
జనగామ జిల్లాకేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్నటువంటి వివిధ రకాల హోటళ్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో






బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా పరిశుభ్రతను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఫుడ్‌సేఫ్టీ అధికారి వినీల్‌కుమార్ మాట్లాడుతూ ఆహార పరిశుభ్రతను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని హోటళ్ల యజమానులను హెచ్చరించారు. హోటళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సిబ్బందికి క్యాప్స్, డ్రెస్ కోడ్ ఉండాలని, హ్యాండ్ గ్లౌసేస్ వాడాలని సూచించారు. ఈ సందర్భంగా 12ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్‌లను తనిఖీచేసి 13వేలు జరిమానాలు విధించారు. ఈ తనిఖీలో జిల్లా ఆహార పరిరక్షణ అధికారితో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులిశేఖర్, సానిటరీ జవాన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

**జనగామ టౌన్, అక్టోబరు 8 (ప్రభాతవార్త) :**
ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదాముని అదనపు



కలెక్టర్ బెన్షలోమ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతానమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, జనగాం తహసీల్దార్ హుస్సేన్ ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## 10న ఉచిత హోమియోవైద్య శిబిరం

**జనగామ టౌన్, అక్టోబరు 8 (ప్రభాతవార్త) :**
జనగామలో ఈనెల 10వ తేదీ శుక్రవారం ధర్మకంచలో ఉన్న యూపీహెచ్‌సీలో ఉదయం 10గంటల నుండి ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మమత తెలిపారు. హైదరాబాదులోని రామంతపూర్ ప్రభుత్వ హోమియో కళాశాల వైద్య సిబ్బంది జిల్లాలో ఉచితహోమియో వైద్యశిబిరం నిర్వహించి మోకాళ్లనొప్పులు, నడుమునొప్పి, మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందజేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డిజిటల్ లైబ్రరీ ప్రారంభం..

**బచ్చన్నపేట, అక్టోబరు 8 (ప్రభాతవార్త) :**
బచ్చన్నపేట మండలకేంద్రంలో డిజిటల్ లైబ్రరీని రాపెల్లి వెంకటేశ్వర్లు నిర్వాహకుని తల్లిదండ్రులు చంద్రమోళి-శంకరమ్మ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ కాన్సెప్ట్ ఇంతవరకు ఎక్కడ లేదని, మొదటగా జనగామ జిల్లా బచ్చన్నపేటలో డిజిటల్ లైబ్రరీని (సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంట్రప్రేనర్ )వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా కలెక్షన్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, ఈ




బుక్స్, స్టడీ మెటీరియల్, వీడియోస్ రూపకంగా పైవన్నీ జస్ట్ వన్ క్లిక్ ద్వారా ఒకే దగ్గర లైబ్రరీలో అందుబాటులో ఉండేందుకే ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిజిటల్ లైబ్రరీ గ్రామీణ ఇండియా కనెక్టెడ్ స్మార్ట్ టుమారో అనే లక్ష్యంతో ఈ యొక్క కాన్సెప్ట్ తీసుకోవడం జరిగిందని, దీనిని బచ్చన్నపేట మండలంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు, యువకులు ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. యొక్క లైబ్రరీలో సభ్యులుగా చేరి ఒక నెలలో 20 గంటలకు సంబంధించినటువంటి కోర్సును చేసుకోవచ్చునని, నెలరోజులలో 20రోజులు ఈ యొక్క సేవలను పొందుటకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అవకాశం ఉంటుందన్నారు. అతి తక్కువగా నెలవారి రుసుం ఉంటుందని తెలిపారు. అలాగా ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పిల్లలకు యువకులకు అవగాహన శిక్షణలో పాల్గొన్నందుకు వారికి సోర్స్ ఢిల్లీ వారిచే సర్టిఫికెట్ ప్రధానం చేయబడుతుందన్నారు. మండల ప్రజలందరూ డిజిటల్ లైబ్రరీని ఆదరించి మీరు సేవలను పొందాలన్నారు. కార్యక్రమంలో రాపల్లి జ్యోతి, ప్రసాదు, పురాణం శ్రీనివాస్, శివకుమార్,రామకృష్ణ విద్యామందిర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన టీబీఎన్ఆర్‌కెఎస్

**రఘునాథపల్లి, అక్టోబరు 8 (ప్రభాతవార్త) :**
భవన నిర్మాణ రంగాల కార్మికసంఘం వెల్డి గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షులు రాసమల్ల ఎల్లస్వామి తల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో



బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న టిబిఎన్ఆర్‌కేస్ రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో సమైక్య పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎడ్ల యాకస్వామి, మరి కుక్కల రాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి నరహరి, కొయ్యోడా యాదగిరి, మాజీ అధ్యక్షులు తాడూరి సీతారాములు, సీనియర్ మేస్త్రి మద్దెల స్వామి, శాతర్ల నరసింహులు, యాదగిరి, సత్తయ్య, నీలం ఉప్పలయ్య తదితరులు పరామర్శించారు.

## పారామెడికల్ డిప్లమో కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, అక్టోబరు 8 (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు 2025-26 విద్యాసంవత్సరానికి గాను రెండు సంవత్సరముల పారామెడికల్ డిప్లమా కోర్స్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్స్ (డి.ఎం.ఐ.టి.), డిప్లమా ఇన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ కోర్స్ (డి.ఓ.ఏ.) కోర్సులకు ఇంటర్‌లో బైపిసి, ఎంపీసీ చదివిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నా మన్నారు. ఒకవేళ బైపిసి, ఎంపీసీ విద్యార్థులు లేనియెడల ఇంటర్ విద్యగల ఇతర సమాన అర్హతగల కోర్సు చేసిన వారినుండి కూడా దరఖాస్తులను కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకునేవారు పారామెడికల్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన ద్వారా కోరారు.

# జనగామ వార్త



## వరంగల్ 2 డిపోలో కార్మికులకు స్వీట్లు పంచిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను

**అక్టోబర్ 8, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ :**
దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల లో ప్రయాణించడం వల్ల అత్యధిక ఆదాయం వచ్చిన సందర్భంగా ఆర్టీసీ ఎండీ గారి ఆదేశం ప్రకారం వరంగల్ 2 డిపోలో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్




డి. విజయభాను కార్మికులకు స్వీట్లు పంచారు, మరియు దసరా పండుగ సందర్భంగా అత్యధిక ఫెయిర్ పెయిడ్ ఆదాయం తీసుకొచ్చిన కార్మికులను అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ బీటెక్ చదివిన జేబిఎం బస్సు టెక్నికల్ సపోర్టర్ ఆశాజ్యోతికి మొదటి స్వీట్ ప్యాకెట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, మరియు వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచందర్, అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆఫీస్ సూపర్నెంట్ సురేష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసాని రవి, సేఫ్టీ వార్డెన్ ఎస్. బి. రావు, మరియు సూపర్వైజర్లు, ఏడీసీలు జేబిఎం బస్సు సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపడి గుడిసె దగ్ధం..

### ఇంటి సామగ్రి కాలి బూడి

**ములకలపల్లి అక్టోబర్ 8, (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని ముకమామిడి గ్రామంలో నివాసం ఉంటున్న ములకేశ్వరరావు కుటుంబంపై ప్రకృతి విపత్తు తీవ్ర ప్రభావం చూపింది. బుధవారం సాయంత్రం మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ అకాల వర్షంలో, ముకమామిడి గ్రామంలోని ములకేశ్వరరావు నివాసం ఉంటున్న గుడిసెపై పిడుగు పడటంతో అది క్షణాల్లోనే దగ్ధమైంది. ఈ ప్రమాదంలో గుడిసెలోని ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోయి బూడిదైంది. ములకేశ్వరరావు పని నిమిత్తం బయటకు వెళ్లి ఉండటం, ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, జీవనాధారం కోల్పోయిన ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. దీనిపై ములకేశ్వరరావు కుటుంబం స్పందిస్తూ, తమకు జరిగిన నష్టాన్ని పరిగణించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వేడుకుంటోంది.

## ఇసుక లారీ పట్టివేత

**అశ్వాపురం,(ప్రభాతవార్త),అక్టోబర్8**
మణుగూరు మండలం రామానుజవరం ఇసుక ర్యాంపు నుండి నకిలీ డీడీ లతో హైదరాబాద్ కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని అశ్వాపురం పోలీస్ స్టేషన్ ముందు సిఐ జి అశోక్ రెడ్డి స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# తెలంగాణ ప్రభుత్వం టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలి

**-టిఎస్‌యూటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. సుజన్ ప్రసాద రావు**

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలని, సిలబస్ మార్చి, క్వాలిఫై మార్క్స్ మార్చాలని టిఎస్‌యూటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.సుజన్‌ప్రసాద్‌రావు అన్నారు. ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి చేస్తూ ఈ మధ్యన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు సందర్భంగా బుధవారం నర్సంపేట జడ్పిహెచ్ఎస్ మహేశ్వరం, జడ్పిహెచ్ఎస్ బాయ్స్, యూఆర్ఎస్, యూపీఎస్ వల్లబ్ నగర్ పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో చర్చిస్తూ టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు మాట్లాడుతూ




రాష్ట్ర ప్రభుత్వం టెట్ పైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రివ్యూ పిటిషన్ వేయాలని, గత 2010 తర్వాత నియామకమైన ఉద్యోగులందరికీ టెట్ క్వాలిఫికేషన్ ఉంది. అంతకు ముందు ఉన్న ఉపాధ్యాయులకు దాని అవసరం లేదని గతంలో చెప్పినప్పటికీ ఇప్పుడు దాన్ని తప్పనిసరి చేస్తూ తీర్పు ఇవ్వడం సరైనది కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం టెట్ అర్హత సాధించడానికి కేవలం రెండు సంవత్సరాల గడువు ఇవ్వడం సరైనది కాదని, తప్పనిసరి పాస్ చేయాలని ఉన్నప్పుడు సిలబస్ అసంబద్ధంగా ఉండడం వల్ల సిలబస్ మార్చాలని, అదేవిధంగా గడువు పెంచాలని, క్వాలిఫై మార్క్స్ 60 శాతం నుండి 50శాతం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయమై తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని, అదేవిధంగా ఎస్ టి ఎఫ్ ఐ కూడా రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని గుర్తు చేశారు . కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి కథగంట్ల రమేష్, మండల అధ్యక్షులు ఎండి.రాయ బోస్ ప్రధాన కార్యదర్శి హర్ష ,మండల కోశాధికారి ఈగ చంద్రశేఖర్ , శకినాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



పట్టణంలోని 10వార్డుకు చెందిన సాంబారి సత్యం బుధవారం తెల్లవారుజామున అకాల మృతిచెందడంతోవారి పార్థివ దేహానికి 10 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పూల మాల వేసి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ఆర్థికసహాయంగా రూ.5000 సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎదరబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వలుస సత్యం, డాక్టర్ హరి బాబు, మూస్కు రాజేందర్, పసునూరి రమేష్, నాగిశెట్టి ప్రవీణ్, పస్తం కృష్ణ, ఆరేపల్లి కిరణ్, కంప సమ్మయ్య, మల్యాల శ్రీనివాస్, అడెపు రవిందర్, చిటిమల్ల బ్రహ్మ చారి, గోరంట్ల మహేందర్, మేడి నరేష్, గ్యార శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు న్యాయమూర్తి దాడిపై నిరసన

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**




సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ హవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ రాజకీయ వామపక్ష విప్లవ ప్రజాసంఘాలు ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ నర్సంపేటలో ప్రజాఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర నేత పంజాల రమేష్, సీపీఎం జిల్లా నేత కోరబోయిన కుమారస్వామి, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత ఎం. శ్రీనివాస్, ఎంఆర్‌పిఎస్ జాతీయనేత కే.ప్రణయదీప్ కాంగ్రెస్ నేత డా.గద్దవెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ జస్టిస్ పై బూట్ తో దాడి చేసిన న్యాయవాది రాకేష్నా కఠినంగా శిక్షి ంచాలని ఈ దాడి భారత ప్రజాస్వామ్యం న్యాయవ్యవస్థ రాజ్యాంగం పై జరిగిన దాడిగా పెర్కొన్నారు ఈ దాడి మతోన్మాదులు దుష్ట పన్నాగం లో భాగంగా జరిగింది అని మతతత్వ ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలకంటి రాజేందర్, తిరుపతి, బాలకృష్ణ, వీరస్వామి, కృష్ణా, వెంకటస్వామి, ప్రదీప్ కుమార్, సారంగపాణి, పూలక్క, మల్లయ్య, రాజు, రమేష్ పాల్గొన్నారు.

## పాలస్తీనా ప్రజలపై దాడులకు వ్యతిరేకంగా నిరసన




**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

పాలస్తీనా ప్రజలపై జినోసైడ్ హత్యా కాండకు పాల్పడు తూ ఇజ్రాయిల్ జరుపు తున్న దురాక్రమణ దాడులు నేటికీ రెండు సంవత్స రాల అవుతు న్న సందర్భంగా బుధవారం సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ నిరసన పిలుపులో భాగంగా ఆ పార్టీ నాయకుల తో పాటు సిపిఐ సిపిఎం తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు నర్సంపేట బిఆర్ అంబేద్కర్ సెంటర్లో ధర్నా చేశారు. ఇందులో పాల్గొన్న న్యూడెమోక్రసీ, సిపిఐ, సిపిఎం, ప్రజా ఫ్రంట్ పార్టీల నాయకులు కార్యకర్తలు ఇజ్రాయిల్ అమెరికా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ కార్యదర్శి ఎలకంటి రాజేందం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్, పంజాల.రమేష్, సిపిఐ రాష్ట్ర నాయకులు కే కుమారస్వామి, టిపిఎఫ్‌రాష్ట్ర నాయకులు జనగాం కుమారస్వామి

## దళిత బిడ్డపై మంత్రి పొన్నం వాఖ్యలు సరికావు

**నల్లబెల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బలహీన వర్గాల మాదిగ జాతి బిడ్డ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షులు పరికి రత్నం అన్నారు. నిండు సభలో ఆలస్యాన్ని కారణం చూపి అసభ్యకరమైన, అవమానకరమైన మాటలు మాట్లాడి మా జాతి బిడ్డను కించపరిచారన్నారు. ఇప్పటికైనా మానవ హక్కుల కోసం పరితపించే అనునిత్యం పోరాడుతున్న మా సామజిక వర్గాన్ని అవహేళన చేసే విధంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకుండే ప్రసక్తే లేదన్నారు. తక్షణమే పొన్నం ప్రభాకర్ తన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేకపోతే ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా నిరసనలు చెప్పడదుతామని హెచ్చరించారు. సీనియర్ ఎంఆర్‌పిఎస్ నాయకులు పరికి కోర్నెల్ మాదిగ, బొట్ల మొగిలి మాదిగ, మామిండ్ల పెద్ద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ మండల కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. జిల్లా కార్యదర్శి అంజద్ ఖాన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఏర్పాటు చేయగా రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. మండల అధ్యక్షునిగా గుగులోతు వీరన్న ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షునిగా ఎర్రబోయిన రవీందర్, కార్యదర్శిగా పై విజయశంకర్, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ అంకుష్ గుగులోత్ అశోక్, కోశాధికారిగా తెప్ప చిరంజీవి ప్రచార కార్యదర్శిగా ధరావత్ సంతోష్, సహాయ కార్యదర్శులుగా బక్కి రాజేందర్, దేగల రాజు, కార్యవర్గ సభ్యులుగా ఒగ్గుల నరేందర్, గంధం దేవేందర్, సామంతుల రాకేష్, దార్ల నరసింహస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఉద్యోగులంతా ఎల్లప్పుడూ ఐక్యతను చాటుకోవాలన్నారు హక్కుల సాధన సంస్థల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు వెళ్లామన్నారు కార్యక్రమంలో రెవెన్యూ నాన్ గెజిటెడ్ సిబ్బంది తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



## సమాచార హక్కుచట్టంపై 3వ అంగన్వాడీ కేంద్రంలో అవగాహన

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



పోషణ మాసం సందర్భంగా బుధవారం నర్సంపేట 3 అంగన్వాడి కేంద్రంలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు సీడీపీవో మధురిమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఈ చట్టం ద్వారా ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది అని తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డల ఆరోగ్య అవసరాలను తీర్చడంతోపాటు, సామాజిక చైతన్యం కూడా చాలా అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట సెక్టార్ సూపర్ వైజర్ శీ.రమ, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, స్థానిక అంగన్వాడీ టీచర్ తీ. శిరీష, అనిల్ కుమార్, సారయ్య, రాజేష్, శివ, సరోజన, నవ్య, శివాణి, శ్రావణి, రవళి, సుష్మ, ఫర్హానా, రజిని, వనిత, అంగన్వాడీ టీచర్స్ రమ, పద్మ, వాణి, సరస్వతి ఆయా చంద్రకళ, గర్భిణీ, బాలింత స్త్రీలు, తల్లులు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మకు నివాళ్లర్పించిన మంత్రి తుమ్మల

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మకి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. బుధవారం మంత్రి తుమ్మల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన కాంతమ్మ మృతిపై ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# కాంగ్రెస్ బాకీ కార్డును పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**టేకుమట్ల అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

టేకుమట్ల మండలంలోని అంకుశపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డును పంపిణీ చేశారు. బుధవారం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గిరవేణి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీకి ముఖ్య అతిథులుగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి, టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై. ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు, వృద్ధులకు 2000 నుండి 4000, దివ్యాంగులకు 6000 రూపాయలు, కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ ఆడబిడ్డల కు పెళ్లిలకు తులం బంగారం, చదువుకునే పిల్లలకు స్కూటీలు ఫ్రీగా ఇస్తామని, రైతు రుణమాఫీ



పూర్తిగా చేయలేదని సన్నవడ్లకు బోనస్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వీటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క పని కూడా సరిగా చేయలేకపోయారు. స్థానిక సంస్థల ఎన్నికల కొరకు వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని వారు కోరారు. కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించారు. గ్రామాలలో ట్రాక్టర్లు డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, హరితహారం వంటి అనేక పథకాలు పెట్టి గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బండేల స్నేహలత నరేష్, టేకుమట్ల మాజీ వైస్ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, మండల నాయకులు పోతన వేణి అరుణ్, చిలుక రమేష్, కంచం కుమార్, తిప్పి రెడ్డి రవీందర్ రెడ్డి, సాదా మహేందర్, సాదా రమేష్, మేకల శ్రీకాంత్, మేకల అనిల్ ,నూనేటి రమేష్, నూనేటి ఐలయ్య, గిరవేణి కిరణ్, కూకట్ల రమేష్, శ్రీకాంత్, తెడ్ల కుమార్, దుబ్బాక కొమరయ్య, నాగరాజ్, పండుగ ఓదేలు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై మతోన్మాదుల దాడిని ఖండించండి !!

### సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్!!

### సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డ్ ల తో నిరసన

**భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త**



సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడి నీ నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ప్లకార్డ్స తో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండించాలని , జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ అన్నారు. ఈ దాడిని కమ్యూనిస్టు పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ పైన మాత్రమే కాదు !! భారతదేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపైన దాడి గా చూడాలని అన్నారు. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, అది గిట్టని మతోన్మాద శక్తులు లాయర్ రాకేష్ కిషోర్ రూపంలో దాడులు చేపిస్తున్నారని తెలిపారు. బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద అరాచకాలను ఆపాలని లాయర్ రాకేష్ కిషోర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్, పీక రవి, రవీందర్, జనార్దన్, పొనగంటి లావణ్య, పల్లెల రజిత, పెద్దమామల సంధ్య, ఇటికల శ్రీలత, పోతుగంటి స్వప్న, వాసం రజిత, సుభద్ర, రాజమణి తదితరులు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## గని ఆవరణలో కార్మికులకు అవగాహన కార్యక్రమం

**భూపాలపల్లి, అక్టోబర్ 08, ప్రభాత వార్త**

కేటీకే-5 ఇన్‌క్లైన్ పరిధిలోని ఉద్యోగులకు గుండె సంబంధిత వ్యాధులు మరియు స్ట్రోక్ పై అవగాహన కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ పద్మ , మెడికల్ ఆఫీసర్, ప్రధాన వక్తగా హాజరై గుండె జబ్బులు, స్ట్రోక్ కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలు, మరియు జీవన శైలిలో మార్పులు ద్వారా వాటిని ఎలా నివారించవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ మాచర్ల రమేష్ , వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్ , గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, ప్రతినిధి సంఘం పిట్ సెక్రటరీ చుంచుల గట్టు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి విలువైన సమాచారాన్ని అందించబడింది.



## కార్మిక కాలనీ సమస్యలు పట్టవా

**భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కార్మిక కాలనీలో కార్మికులు, కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు సింగరేణి అధికారులకు పట్టవా అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంపేటి రాజయ్య ఆరోపించారు. ఏరియాలోని రామప్ప కాలనీలో గత రెండు నెలల నుంచి పేరుకుపోయిన చెత్త కుప్పలను కాలనీ వాసులతో పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. నెలల తరబడి కాలనీలో చెత్త కుండిల్లో కుళ్లిపోయి దుర్వాసన వ్యాపిస్తుందని మండిపడ్డారు. వర్షాల వలన చెత్త కుళ్లిపోవడం వలన ఈగలు, దోమలు వ్యాప్తి చెందినట్లు తెలిపారు. పందులు స్వైర విహారం చేస్తున్నాయని ఆరోపించారు. సింగరేణి నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్న అధికారులు స్థానిక కార్మికుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదన్నారు. అధికారుల కాలనీలో ఈవిధంగా చెత్త పేరుకుపోతే ఎలా చుసుకుంటర్నారు. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని కాలనీలో పెరుకుపోయిన చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసులు సీజనల్ వ్యాధుల భారీన పడుతున్నారని యుద్ధ ప్రాతిపదికన బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల మందు స్ప్రే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కాలనీ వాసులు మహేందర్, రాజు, రమేష్, బాబురావులు పాల్గొన్నారు

## 21 నుండి కాళేశ్వరంలో లక్ష పత్రి పూజలు

**మహదేవపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

ఈనెల 21వ తేదీ నుండి నవంబర్ 11వ తేదీ వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసను పురస్కరించుకొని లక్ష పత్రి పూజలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున లక్ష పత్రి పూజలు జరుపుకునే వారు రూ.8,000/- దేవస్థానం కౌంటర్‌లో చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. ఒక రోజు 5పూజలు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ : 9000480931, 9704639706 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## ఇసుక లారీ పట్టివేత

**అశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్8**

మణుగూరు మండలం రామానుజవరం ఇసుక ర్యాంపు నుండి నకిలీ డీడీ లతో హైదరాబాద్ కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని అశ్వాపురం పోలీస్ స్టేషన్ ముందు సిఐ జి అశోక్ రెడ్డి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేయాలి..!

### -మహదేవపూర్ తహశీల్దార్ రామారావుకు వినతి..

**మహదేవపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్ కులాలు(ఎస్సీ) మరియు వెనుకబడిన వర్గాల (బీసీ) వ్యక్తులు భారత రాజ్యాంగం మరియు ప్రభుత్వ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా కుల ధృవపత్రాలు ఉపయోగించి రిజర్వ్ సీట్లలో ఎన్నికల్లో పోటీ చేయకుండా వారి కుల ధృవపత్రాలను రద్దు చేయవలసినదిగా మహదేవపూర్ తహశీల్దార్ రామారావుకు బుధవారం మహదేవపూర్ యువతవిజ్ఞప్తి చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 మరియు 342 ప్రకారం, షెడ్యూల్ కులాలు (ఎస్సీ) మరియు షెడ్యూల్ తెగలు (ఎస్టీ) గా గుర్తింపు పొందినవారు హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలను ఆచరించే వారికే వర్తిస్తాయన్నారు. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తులు షెడ్యూల్డ్ కులానికి చెందిన వారిగా పరిగణించరాదు అని భారత రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్, 1950 – ప్యారాగ్రాఫ్ 3 స్పష్టంగా పేర్కొంటుందన్నారు. అదేవిధంగా, వెనుకబడిన వర్గాల (బీసీ) కేటగిరీలో రిజర్వేషన్ పొందడం ఆర్టికల్ 15(4) మరియు ఆర్టికల్ 16(4) ఆధారంగా "సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలు" అనే నిర్వచనంపై ఆధారపడి ఉంటుందన్నారు. కానీ ఒక బీసీ వ్యక్తి క్రైస్తవ లేదా ముస్లిం మతంలోకి మారిన తర్వాత, ఆయన/ఆమె పూర్వ సామాజిక వర్గానికి చెందరాని, అందువల్ల బీసీ కేటగిరీ కింద ఉన్న రిజర్వేషన్ ప్రయోజనాలకు అర్హులు కారని జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ (ఎన్‌సీబీసీ) మరియు సుప్రీం కోర్టు తీర్పులు స్పష్టంగా పేర్కొన్నాయని తెలిపారు.

ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, కాబట్టి నామినేషన్లు స్వీకరించబడే ముందు, క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీ మరియు బీసీ వ్యక్తుల కుల ధృవపత్రాలను పరిశీలించి రద్దు చేయవలసిందిగా నమ్రంగా అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే కుల ధృవపత్రాలను దుర్వినియోగం చేసిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది నిజమైన ఎస్సీ మరియు ఎస్టీ వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన సామాజిక న్యాయం (సోషల్ జస్టిస్) సూత్రాన్ని కాపాడే దిశగా ఒక కీలకమైన చర్య అవుతుందని పేర్కొన్నారు.



## సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి పార్టీని వీడిన నారాయణ

**బయ్యారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని అల్లిగూడెం గ్రామానికి చెందిన అవిరె నారాయణ సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీనీ విడుతున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 14ఏళ్ల వయసు నుండి న్యూడెమోక్రసి పార్టీలో నాలుగు దశాబ్దాల కాలంపాటు అనేక విభాగాల్లో పనిచేసినట్లు తెలిపారు. న్యూడెమోక్రసి పార్టీ చంద్రా పుల్లారెడ్డి, గద్దం వెంకటరామయ్య, అశోక్ అజ్ఞాత దళం సమయంలో పార్టీ కొరియర్‌గా పనిచేసి అనేక కేసుల పాలైయ్యానని గుర్తుచేశారు. న్యూడెమోక్రసి పార్టీ నాయకులు సిద్ధాంతాలను గాలికి వదిలేయడం వలన పార్టీ ప్రజాధారణ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీలో చేరకుండా స్వచ్ఛందంగా జీవితాన్ని గడుపాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## డెంగ్యూ వ్యాధితో బాలుడు మృతి

**బయ్యారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



మండలంలోని జగ్గుతండా గ్రామానికి చెందిన గోగుల అజయ్(15) డెంగ్యూ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. మృతుని తల్లిదండ్రుల తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 28న తీవ్ర జ్వరంతో బాధపడుతున్న అజయ్‌ను జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందని అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు డెంగ్యూ జ్వరంగా నిర్ధారించారు. వైద్యులు వరంగల్ ఎంజిఎంకు రిఫర్ చేయగా అక్కడ వారం రోజుల పాటు చికిత్స పొందుతున్న క్రమంలో రక్తకణాలు తగ్గి మృతిచెందినట్లు తెలిపారు.

**-అజయ్ మృతి బాధాకరం:** అజయ్ మృతి బాధాకరమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్రచారి వివారం వ్యక్తం చేశారు. పదొవ తరగతి చదువుతున్న అజయ్ చదువుల్లో, ఆట్లో చురుకుగా పాల్గొనేవాడని, అతని మరణ వార్త తమను తీవ్రంగా కలచివేసిందన్నారు. అజయ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో రెండు నిమిషాలు మౌనం పాటించినట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి స్థానాన్ని బీసిలకు కేటాయించాలి

**గార్ల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



రాబోయే స్థానిక ఎన్నికల్లో గార్ల జెడ్పిటిసి స్థానాన్ని బీసిలకు కేటాయించాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ కోరారు. బుధవారం స్థానిక వర్తకసంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసిలలో సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటును దృష్టిలో ఉంచుకొని గార్లలో ఎస్టీ తర్వాత అధిక జనాభా ఉన్న బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళకు జెడ్పిటిసి స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు చెవులు మహేష్‌యాదవ్, గజ్జి రామయాదవ్, లింగయ్య, రామయ్య, మోహన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడోత్సవాలు


**చిన్నగూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

మండలంలోని వివిధ పాఠశాలలో చదివే విద్యార్థులు అండర్-14, అండర్-17 విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం చిన్నగూడూరు మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడోత్సవాల ఎంపిక పోటీలు శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ తెలిపారు. విద్యార్థులు తమ స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డుతో హాజరై పోటీలను విజయవంతం చేయాలన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏవో రాంజీకి సత్కారం

### -నూతన ఏవోగా రాజు బాధ్యతల స్వీకరణ

**బయ్యారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



బయ్యారం మండల వ్యవసాయ శాఖ అధికారిగా గత ఏడు సంవత్సరాలుగా పనిచేసిన బానోత్ రాంజీనాయక్ జిల్లా ఏడిఏ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్నట్లు ఏడిఏ శ్రీనివాసరావు తెలిపారు. బయ్యారం ఏవోగా కే.రాజు బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తపెల్లి, గంధంపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిఏ సమక్షంలో మండల ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ డీలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఏవో రాంజీనాయక్‌కు వీడ్కోలు పలుకుతూ నూతన వ్యవసాయ శాఖ అధికారికి పూల బొకే అందజేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ రాంజీనాయక్ చిన్న, సన్నకారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అన్ని విధాలుగా సహకరించి వారి అభిమానాలు పొందారన్నారు. అలాగే నూతన అధికారి రాజు అందరికి సహకరిస్తూ పనిచేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, తేజస్వీని, సొసైటి స్టాఫ్ రాజేష్, సిబ్బంది సురేష్, సతీష్, ముధాకర్, ఫర్టిలైజర్స్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, డీలర్లు కలింగరెడ్డి, శేఖర్, క్రాంతి, రంజాన్, ఇస్మాయిల్, మీరా, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఐని ఆధరించాలి


**గార్ల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికల్లో గార్ల జెడ్పిటిసి స్థానానికి సిపిఐ పోటీకి సిద్ధంగా ఉందని ప్రజలు సిపిఐని ఆధరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవనంలో కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేస్తున్నటువంటి సిపిఐ పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాడేది ఒక్క సీపిఐ పార్టీ అని అన్నారు. మండలంలోని నాలుగు ఎంపిటిసి స్థానాలు, ఒక జెడ్పిటిసి స్థానంలో నిలబడే సిపిఐ అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, నర్సింహారావు, జనార్ధన్, బిక్షమయ్య, వీరన్న, కోటేశ్వరి, లోకేష్, సుధాకర్‌రెడ్డి, శివ, సదారంజన్, రాంబాబు, యశ్వంత్, లాలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకంగా మొక్క నాటిన కూతురు

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



మున్సిపాలిటి పరిధిలోని అస్థినాపురం కాలనికి చెందిన చందుపట్ల పద్మావతి ఇటీవల మృతిచెందగా ఆమె జ్ఞాపకార్ధంగా కుతురు అమూల్యాతో హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదేవిధంగా అమ్మ పేరుతో మొక్క నాటడం గొప్ప అనుభూతి ఇచ్చిందని, మా అమ్మ జ్ఞాపకార్ధంగా నాతో మొక్కలు నాటించిన దైద వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, ధార హిందూభారతి, వెంకటేశ్వర్లు, రవి, వెంకన్న, పుల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## క్షయ వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

### -డియంహెచ్‌వో డాక్టర్ రవిరాథోడ్

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. బుధవారం ఐడిఓసిలోని వైద్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు, మూడు వారాలకు మించి దగ్గు ఉన్న వారందరిని గుర్తించి తెమడ పరీక్ష చేయించాలని, అవసరమైతేనే ఎక్స్ రే తీయించడానికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపించాలన్నారు. టీబీ వ్యాధి ఆరు నెలలు మందులు వాడితే నయం చేయబడుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పూటం క్యాంప్‌లు పెట్టాలని జిల్లాలో క్షయ వ్యాధిని అంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ బ్లేస్సీ, కె.వి రాజు, నీలిమాశ్వేత, అశోక్, ల్యాబ్ టెక్నిషియన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి అభ్యర్థులను గెలిపించాలి

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాల్లో సీపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య, ఇఫ్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మధార్‌లు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగబోతున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో జిల్లాలో 15ఎంపిటిసి, 5జెడ్పిటిసి స్థానాల్లో పార్టీ పోటీలో నిలుస్తుందన్నారు. గత 40ఏళ్లకు పైగా ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. నిజాయితీగా, నిస్వార్ధంగా నిరంతరం నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధికి పాటుపడే సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసిని ఆదరించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కోటమ్మ, కవిత, యాకయ్య, నాగన్న, వసంత, అరుణ, యాకయ్య, దేవేందర్, సుమన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యార్థిని రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*
విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ కు చెందినటువంటి విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవకాశాలు కల్పించాలని, వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీయవచ్చని అభిప్రాయపడ్డారు. క్రీడల ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ రకాల క్రీడల పోటీలు నిర్వహించడమే కాకుండా వారిని వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో జగిత్యాల జిల్లాలో నిర్వహించినటువంటి ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి టైక్వాండో పోటీలలో పాఠశాల కు చెందినటువంటి బి.సహస్ర(8 తరగతి,అండర్ 17) విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ప్రాతినిధ్యం ఇవ్వబోతున్నదని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని విద్యార్థినికి అందజేసి రాష్ట్రస్థాయిలోనూ విశేషంగా రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

*శంకరపట్నం, ప్రభాత వార్త:*
శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టర్ లను ఇతర రికార్డులను తనిఖీ చేశారు. ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల రికార్డులను పరిశీలించి అందులో అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వాలని సూచించారు. అవుట్ పేషెంట్ల తో మాట్లాడుతూ వారు అధిక రక్తపోటు, షుగర్ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను వాడుతున్నారా అని అడిగి తెలుసుకుని అందరూ వాడుకోవాలని మందుల ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందుల పరిశీలించారు. మొదటి కాన్పులను సిజేరియన్ చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నార్మల్ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలని వైద్యాధికారి కి సూచించారు. రికార్డులను పరిశీలించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు నాయక్ వైద్యశాలలో డిస్పెన్సరీ, ల్యాబ్, రక్త పరీక్ష కేంద్రం, టాయిలెట్ లాంటి ప్రదేశాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించి వైద్యాధికారికి తగుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణి, శ్రవణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు



## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్

### 105 వాహనాలు స్వాధీనం..

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*
కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్, వినాయక నగర్ లో బుధవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగాయి. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 105 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 77 బైకులు, 27 ఆటోలు, ఒక ట్రక్ ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీసీపీ హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , ప్రదీప్ , సంజీవ్ , సదన్ కుమార్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.









## చెట్ల పొదలను తొలగింపు : ఎస్సై కరుణాకర్

*ఇనుగుర్తి అక్టోబర్ 8 ప్రభాతవార్త*
పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా సామాజిక సేవలో ముందుంటామంటూ ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి ఎస్సై జి




కరుణాకర్ ఆధ్వర్యంలో బుధవారం రహదారి పక్కన పెరిగిన చెట్ల పొదలను తుప్పలను జెసిబి సహాయంతో తొలగించారు దీని ద్వారా మండల కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా గ్రామస్తులు,మండల ప్రజలు వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్సై కరుణాకర్ కు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్, మోనేందర్, తదితరులు పాల్గొన్నారు

## అధిష్టానం అవకాశం ఇస్తే జెడ్పిటిసి బరిలో పోటీలో ఉంటా

*నరసింహుల పేట అక్టోబర్ 8 ప్రభాతవార్త*



అధిష్టానం అవకాశమిస్తే టిఆర్ఎస్ పార్టీ నుండి జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో నిలుచుంటానని ముంగిమడుగు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు గుగులోతు రవి నాయక్ అన్నారు బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నర్సింలు పేట జెడ్పిటిసి ఎస్టీకి రిజర్వేషన్ కావడంతో తమకు అవకాశం కల్పించినట్లయితే జెడ్పిటిసి బరిలో నిలుచుంటానని దీనికి మండల టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తమకు అవకాశం కల్పించాలని వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా పోటీచేయడానికి సిద్ధం

*నెల్లికుదురు,అక్టోబర్ 8, ప్రభాతవార్త*
ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉండి,తనకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్పార్టీ నాయకత్వానికి ధరఖాస్తును అందచేసినట్లు మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన బొల్లు కవితలింగమూర్తి తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... ..బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఎంపిటీసి అభ్యర్థిగా బిసి మహిళ స్థానం



ఐనందున,బిసి మహిళ స్థానంలో గ్రామం నుండి ఎంపిటీసి అభ్యర్థిగా పోటీచేయడానికి సిద్ధంగా ఉన్నామని,ఈ మేరకు తమ అభ్యర్థనను పార్టీ పెద్దలకు అందచేశావంని, పార్టీ అశీస్సులు,స్థానిక నాయకత్వం దీవెనలు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,ప్రజల సహకారంతో గెలుపొందలనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు.

# ఏజెన్సీలో పరిషత్ ఎన్నికల రిజర్వేషన్ రద్దు చేయాలి

**కొత్తగూడ, అక్టోబర్ 8, ప్రభాత వార్త**

5వ షెడ్యూల్ ఏజెన్సీ ఏరియాలో ఉన్న ఉమ్మడి కొత్తగూడ మండలం జెడ్ పి టి సి, ఎంపిటిసి స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ఆదివాసి సంక్షేపరిషత్ నాయకులు తాసిల్దార్ కి వినతి పత్రం



అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 షెడ్యూల్ ప్రాంతంలో ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలు గిరిజనేతర బీసీ కులాలకు రిజర్వేషన్ కేటాయిస్తూ ఎస్ ఈ సి ప్రకటించిందని, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులకు కేటాయించిన జడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలను రద్దు చేసి పూర్తిగా షెడ్యూల్ ట్రైబ్స్ శీగి స్థానిక ఆదివాసీలకు మాత్రమే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన భాస్కర్, గౌరవ అధ్యక్షులు పెండేకట్ల సమ్మయ్య సహాయ కార్యదర్శి బంగారి సారంగపాణి మండల కమిటీ సహాయ కార్యదర్శి బంగారి కృష్ణ పాల్గొన్నారు.

# కొమరం భీమ్ వర్ధంతికి తరలిరావాలి

**కొత్తగూడ, అక్టోబర్ 8, ప్రభాత వార్త**

ఆదివాసి హక్కుల కోసం ఆదివాసి ప్రజల అస్తిత్వం కోసం జల్ జంగిల్ జమిన్ మావ నాటే మావ రాజ్ నినాదంతో ఆదివాసీల 12 గూడెంలను



ఏకం చేసి నిజాం సైన్యంతో పోరాడి అమరుడైన ఆదివాసీల ఆశాజ్యోతి గోండ్ వీరుడు కొమురం భీం 85 వ వర్ధంతిని ఈ నెల 10న కొత్తగూడలో నిర్వహించడం జరుగుతుందని ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. వర్ధంతి కార్యక్రమానికి ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఉన్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాలు, దొర, పటేళ్ళు, ప్రజా ప్రతి నిధులు, విద్యార్థి, మహిళా, యువజన సంఘాలు, పేసా కమిటీ సభ్యులు పాల్గొని ఆ మహనీయునికి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు కుంజ నర్సింగరావు, పూనేం సందీ, పూనెం ప్రదీప్, రామస్వామి పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాలను ఎస్టీలకే రిజర్వు చేయాలి

**గంగారం, అక్టోబర్ 8, ప్రభాతవా**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసి ప్రాంతాలను జనరల్ కు రిజర్వ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని, ఐదవ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో జనరల్ చేసిన స్థానాలను రద్దుచేసి ఎస్టీకి రిజర్వ్ చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకవర్గ పార్టీలను ఓడించాలని, న్యూడెమోక్రసీ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు పుల్లన్న అన్నారు. గంగారం మండలంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి ప్రజానీకం అధికంగా ఉన్న ప్రాంతాలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను ఆదివాసులకు రిజర్వ్ చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అటవి సంపదను దోచి పెట్టేందుకు దేశంలో ఆదివాసీల హననం ఒకపక్క కొనసాగిస్తుంటే ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఐదవ షెడ్యూల్ ను తుంగలో తొక్కుతున్నదన్నారు. రాజకీయ ఆధిపత్యం కొరకు మాత్రమే షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను జనరల్ చేశారని విమర్శించారు. ఈ వ్యవహారంపై ఆదివాసి బిడ్డ మంత్రి సీతక్క మాట్లాడకుండా ఉండడం శోచనీయమని, రాబోయే రోజులలో ములుగు నియోజకవర్గాన్ని జనరల్ చేస్తే ఆమె ప్రశ్నించకుండా ఉంటారా అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి ప్రాంతాలకు, ఆదివాసీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరు కోవడం సరైంది కాదన్నారు. వివిధ పార్టీల్లో ఉన్న ఆదివాసులు ఏకమై హక్కుల కొరకు ఉద్యమించి, పాలక పార్టీల కుట్రలను చేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, యాప వెంకటయ్య, కారం రాజు, బుర్క భరత్, మేడ రాంబాబు, నవీన్ జోగ, వినేష్ పాల్గొన్నారు



# స్థానిక ఎన్నికలుబహిష్కరిస్తున్నాం

## మామిడిగూడెం గ్రామ ప్రజలు

**గంగారం అక్టోబర్ 8,ప్రభాతవా**

జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు దుబ్బగూడెం శివారు మామిడిగూడెం గ్రామ ప్రజలు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42



శాతం రిజర్వేషన్ కల్పించిందని అయతే ,5,6,7,8 వార్డులు మామిడిగూడెం గ్రామానికి చెందినవి ఎస్ సి నేతకాని ప్రజలు అధికంగా నందున ఆ వార్డులను ఎప్పటిలాగే ఏస్ సి ,జనరల్ గా మార్చాలని ఎంపిడివో కు,తసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ఎస్ సి, లకు చెందవాల్సిన రిజర్వేషన్లు అమలు చేయకపోవడం పై నిరసనగా తాము ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు తీర్మానించామని తెలిపారు.

# రంగాపురంలో పోషణ మాసోత్సవాలు

**కేసముద్రం,అక్టోబర్ 8, ప్రభాతవా**

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం మండలం పెనుగొండ సెక్టార్ లోని రంగాపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఆర్ విజయ మాట్లాడుతూ పిల్లలు, బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు, సూచనలు అందజేయాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు,గుడ్లు, ఆకు కూరలు,పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కన్న జయమ్మ, ఎల్.ధనలక్షి ్ర, ఎం.క్రాంతి, పి.పద్మజ, హెల్పర్లు పాల్గొన్నారు.






# అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసనలు

**గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

పోషణ మాసోత్స వాలలో భాగంగా మండలంలోని పడమటి తండా



శివారు పూల్యా తండా, బీరన్న తండా అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల లో లబ్ధిదారులుగా ఉన్న గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహార ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు బొల్లికొండ మంజుల, అన్న పిచ్చమ్మ, హెల్పర్లు పాల్గొన్నారు.

# కేశవపట్నం ప్రజలకు మరింత సౌకర్యం

## టీజీ ఆర్టీసీ కార్గో సేవలు తక్కువ రేట్లకు

## వేగవంతమైన టీఎస్ ఆర్టీసీ కార్గో సేవలు

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బస్టాండ్ లోని టిఎస్ ఆర్టిసి కార్గో సెంటర్ ను బుధవారం రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, కేశవపట్నం పరిసర ప్రాంత ప్రజలకు వేగవంతమైన కార్గో రవాణా సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ సేవలు తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కార్గో ద్వారా మీ యొక్క వస్తువులను పంపించవచ్చని తెలిపారు. తక్కువ రేట్లతో వస్తువులను వేగంగా, భద్రంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామని రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అన్వేష్, హుజురాబాద్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మోళి, ఏజెంట్ తాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ... డ్రంక్ అండ్ డ్రైవ్ డ్యూటీ లో మహిళా పోలీసులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

కరీంనగర్ సిపి గౌస్ ఆలాం ఆదేశాల మేరకు, సేఫ్ హ్యాండ్స్ విత్ తెలంగాణ పోలీస్ – నారీ శక్తి కార్యక్రమం (ఇనిషియేటివ్)లో భాగంగా బుధవారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులు విస్తృత స్థాయిలో ఎన్ఫోర్స్ మెంట్ లో భాగంగా వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్ విధులలో భాగంగా బ్లూ కోల్ట్ విధులు నిర్వహించడం, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కనపర్తి నుండి వీణవంక రహదారికి ప్రారంభమైన మరమ్మతులు...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని కనపర్తి నుండి వీణవంక మండల కేంద్రానికి వెళ్ళే థార్ రోడ్ మూడు సంవత్సరాల భారీ వర్షాల కారణంగా తెగి పోవడంతో అటు వైపు వెళ్ళే గ్రామస్థులు, స్కూల్ బస్ ద్వారా వెళ్ళే విద్యార్థులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సమస్యను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కి కనపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సీనియర్ నేత సమ్మిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మిడి రాకేశ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి లకు తెలియజేయగా వారు ప్రణవ్ దృష్టికి తీసుకెల్లాగా వెంటనే స్పందించి దానికి కావలసిన సుమారు లక్షా 50 వేల విలువ గల పైపులను అందివ్వడనే కాకుండా కాంట్రాక్టర్ తో మాట్లాడి పూర్తి మరమ్మతులు చేయించి చేయాలని కోరారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జర్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల



స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షి ంచారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కగా జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ప పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షి త వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.



## బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు శ్రేయస్కరం

**సిడిపిఓ ప్రేమలత**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 8:**

బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టడం శ్రేయస్కరమని సిడిపిఓ ప్రేమలతఅన్నారు. పోషణ మాసంలో భాగంగా మండల కేంద్రంలోని సిహెచ్ సి నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంచినీరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలకు అవగాహన కల్పించారు. కలుషిత నీరు అపరిశుభ్రత వలన వచ్చే వ్యాధులను నివారించడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆశా, అంగన్వాడీ టీచర్లు 6 నెలల లోపు వయసున్న పిల్లల గృహ సందర్శన నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ కల్పన మెడికల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ సఖి సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## సమాచార హక్కుచట్టంపట్ల అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**




ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు (ఆర్‌టీఐ) చట్టం, 2005పైన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. అక్టోబర్ 5నుండి 12వరకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న సమాచారహక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయిలో అన్నిశాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంద్వారా పౌరులకు సాధికారత కలిగిందని, అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమచర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈచట్టంపట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్‌టీఐకి సంబందించిన దరఖాస్తులని పరిష్కరించడంలో ఇప్పటివరకు అన్నిశాఖల అధికారులు బాగా పనిచేయడం వల్ల జిల్లా ముందజలో ఉందన్నారు. ఇప్పటివరకు ఏఒక్క అప్లికేషన్ పెండింగ్‌లో లేదని, ముమ్మందు కూడా ఇలాగే ఎప్పటికప్పుడు ఆర్‌టీఐ అప్లికేషన్‌లను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్బంగా జిల్లా, మండలస్థాయి అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌరసమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతీఅంశంపైన అవగాహన ఉంటే ప్రతీ దరఖాస్తుకి సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రిందిస్థాయి సిబ్బందికి చట్టంమీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్‌టీఐ జిల్లా నోడల్ అధికారి సుహాసిని, ఆర్డీవో గోపీ రామ్, జెడ్పి సీఈవో మాధురిషా, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, అన్నిశాఖలకు సంబంధించిన జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీటీసీ - ఎంపీపీ పీఠంపై రెడ్ల కన్ను..!

**- జనరల్‌స్థానంతో పెరిగిన పొలిటికల్ హీట్**


**- బరిలోకే దిగేందుకు సన్నద్ధమవుతున్న రెడ్ల ముఖ్యనాయకులు..!!**

**- పార్టీ నేతలచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న నాయకులు**

**- రసవత్తరంగా మారుతున్న స్థానికఎన్నికలు**

**బచ్చన్నపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలో జడ్పీటీసీ - ఎంపీపీ స్థానం జనరల్ కావడంతో రోజురోజుకు పొలిటికల్ హీట్ పెరుగుతూ రాజకీయ చదరంగం రసవత్తరంగా మారుతుంది. జడ్పీటీసీ, ఎంపీపీ పీఠం అధిష్టించేందుకు బరిలోకి దిగేందుకు రెడ్లకన్నుపడడంతో పార్టీలలో ముఖ్యనాయకుల పోటీ రోజుకో తీరు మారుతుండడంతో పీఠం ఎవరికి దక్కేనా అనే సమాలోచన పడ్డారు. కాగా, జడ్పీటీసీ - ఎంపీపీ స్థానాలు జనరల్ స్థానం కావడంతోనే ఎన్నో ఏళ్ల



తరబడి వేచి చూసిన తరుణం ఆసన్నమైందనే ఆలోచనలతోనే రెడ్లు అధికార పార్టీతోపాటు ప్రతిపక్షాల పార్టీలలో సైతం రేసులో దిగేందుకు ముఖ్యనాయకులు సన్నాహాలు చేస్తున్నారనే సమాచారం. ఈసందర్భంగా పలువురి పేర్లుకూడా ప్రచారంలో ఉన్నట్లు తెలిసింది. కాగా, ఆయా ముఖ్యనాయకులు ఆయా పార్టీల నేతల చుట్టూకూడా ప్రదక్షిణలు మొదలుపెట్టినట్లు రాజకీయవర్గాల్లోను ఆసక్తికర చర్చ కొనసాగుతోంది.

చాలా ఏళ్ల అనంతరం జడ్పీటీసీ -ఎంపీపీ స్థానాలు జనరల్ కావడంతో కేంద్రంలో అధికారంలో ఉన్న కమలంపార్టీ..... రాష్ట్రంలో అధికారంలో ఉన్న హస్తంపార్టీ... ప్రతిపక్షంలో ఉన్న కారు పార్టీలలో ముఖ్యంగా జనరల్ స్థానాలలో బలమైన రెడ్లను దించేయోచనలో పావులు కదుపుతున్నాయని సమాచారం. ఐతే చాలా ఏళ్ళ తరువాత బచ్చన్నపేట మండలం జనరల్‌స్థానం రావడంతో ఎలాగైనా పీఠం దక్కించుకోవాలనే ప్రధాన మూడుపార్టీలతోపాటు కమ్యూనిస్టు పార్టీలుసైతం వారికి తగ్గ పద్ధతిలోనే రెడ్లను దించాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుండి గతంలో అనుభవం కలిగిన ముఖ్య రెడ్ల లీడర్లను అనుసరిస్తూ సమయాలచనతో రెడ్డివర్గాలను దించేయోజనలో ఉన్నట్లు సమాచారం కాగా, అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీలో కూడా ముఖ్యంగా జడ్పీటీసీ -ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో అభ్యర్థులను ఆశావాహులలో రెడ్లు ముఖ్యంగా పోటీపడడం గమనార్హం. అదేవిధంగా బిజెపిపార్టీలో కూడా పలువురు రెడ్ల పేర్లు వినిపించగా వాళ్ళు సమాలోచనలతో కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీలకు సమవుజ్జులైన రెడ్లనాయకులను దింపాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. అదేకోణంలో కమ్యూనిస్టు పార్టీలు జడ్పీటీసీ- ఎంపీపీ పీఠాలకు రెడ్లను దింపే ఆలోచనలో ఉన్నట్లు మండలంలో చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ జడ్పీటీసీ - ఎంపీపీ పీఠాలకు రిజర్వేషన్లు జనరల్ కావడంతో రెడ్లమధ్య పోటీతోపాటు బహుజన వర్గాలపోటీ కూడా బలంగానే ఉన్నట్లు సమాచారం. బచ్చన్నపేట మండలంలో జరిగే స్థానికసంస్థ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా ఉంటుందనే ప్రజలు చర్చించుకోవడం విశేషం.

# భూగర్భ జలాల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

భూగర్భ జలాల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, జిల్లాలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. భూగర్భ జల అంచనా సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా భూగర్భ జలాధికారి సిహెచ్. నర్సింహులు జిల్లాలో గల భూగర్భ వనరుల వివరాలను వివిధశాఖల అధికారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో జిల్లాలో భూగర్భ జలవనరులను సంరక్షించడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించడానికి జిల్లాలో గణనీయంగా ఇంకుడు గుంతల నిర్మాణం, సోక్‌పిట్స్ మొదలగు చర్యలను తీసుకున్నామన్నారు. భూగర్భ జలవనరుల సంరక్షణపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే



భూగర్భ జలవనరులను మెరుగు పరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు ఇచ్చారు. అదే విధంగా, భూగర్భ జల ఉపసంహరణ నిబంధనలు - 2023 నిబంధనలను సంబంధిత శాఖల అధికారులు సమర్థంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ, డిఏఓ, డిసిఓ, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.